POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
40
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in
05 అక్టోబర్ 2017, 14 మొహర్రం 1439 హి.ఖ, 05 ఇఖాహ్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**బరాయీనే అహ్మదియ్యలో అల్లాహ్ తాలా నా గూర్చి ఈ విధముగా భవిష్యవాణి చేసెను. "హత్య మొ॥ ఎత్తుగడల నుండి నేను నిన్ను కాపాడెదను." కావున నేటికి నాపై ఎన్నో సార్లు దాడులు జరిగినను అల్లాహ్ తాలా శత్రువుల పన్నాగాల నుండి నన్ను కాపాడెను.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

52వ నిదర్శనము: ఆర్యుల గురువుగా పిలువబడిన పండిత్ దయానంద్ తన అరాచకములో హద్దులు మీరి ప్రవర్తిస్తుండగా, అప్పుడు అతని జీవితం ముగింపుకు చేరుకుందని నాకు భవిష్యవాణి ద్వారా తెలియజేయడం జరిగింది. కావున అదే విధముగా ఆ సంవత్సరంలోనే అతడు మరణించెను. నేను ఆ భవిష్యవాణిని ఖాదియాన్‌లోని ఆర్యసమాజ్‌కు చెందిన షరంపత్ అనే వ్యక్తికి ముందుగానే వినిపించాను. అతడు ఇందుకు సాక్షముగా నేటికి జీవించే ఉన్నాడు.

53వ నిదర్శనము: షరంపత్ యొక్క సోదరుడు బిసెంబర్ దాస్ ఒక నేరారోపణ క్రింద ఖైది చేయబడినాడు. అప్పుడు షరంపత్ అతని సోదరుని గూర్చి దుఆ చేయమని నాతో విన్న వించుకొనెను. కావున నేను అతని గూర్చి దుఆ చేశాను. ఆ తరువాత నేను స్వప్నంలో ఈ విధముగా చూసాను, ఖైదిల పేర్లు మరియు వారి శిక్షలకు సంబంధించిన విషయాలను పొందుపర్చు గదిలోకి వెళ్ళాను, ఆ రిజిస్టర్‌లో ఖైదిలందరి శిక్షలను గూర్చి, వాటి కాలంను గూర్చి వ్రాసి ఉన్నవి. బిసెంబర్ దాస్ ఖైది కాలంను గూర్చి నమోదు చేసిన రిజిస్టర్‌ను నేను తెరచి చూశాను. అందులో ఇన్ని సంవత్సారాల శిక్ష అని వ్రాసి ఉండెను. దానిని నేను నా చేతితో చెడిపివేసాను. ఆ తరువాత అతని శిక్షను గూర్చి చీఫ్ కోర్టులో ప్రవేశపెట్టగా, దాని తుది తీర్పు వెలువడుటకు ముందు ఆ వ్యాజ్యము మరల జిల్లా కోర్టుకే వచ్చునని, అతనికి సగం కాలమే శిక్షను విధించబడునని, పూర్తిగా విడిచి పెట్టరని మరల నాకు చూపించబడెను. నేను ఈ విషయాన్ని ముందుగానే అతని సోదరుడు లాలా షరంపత్‌కు వివరించాను. అతని శిక్షను గూర్చి కూడ తెలిపాను. చివరికి నేను తెల్పినట్లుగానే జరిగింది.

59వ నిదర్శనం: షేక్ మెహర్ అలి హొషియార్ పూర్‌ను గూర్చి భవిష్యవాణి. అనగా నేను స్వప్నంలో చూసాను. అతని ఇంటికి మంటలు అంటుకున్నాయి. నేను వాటిని చల్లార్చాను. దీని అర్థం ఏమిటనగా చివరికి నా దుఆ వలన అతనికి విముక్తి కల్గును. ఈ విషయాన్ని నేను ఒక లేఖలో వ్రాసి షేక్ మెహర్ అలి గారికి ముందుగానే పంపాను. ఆ తరువాత కాలంలో అతడు ఖైదిగా మారాడు. ఆతని శిక్షా సమయంలో నా దుఆల వలన అతడు ఆ శిక్ష నుండి విముక్తి పొందెను.

60వ నిదర్శనము: తరువాత కాలంలో షేక్ మెహర్ అలిని గూర్చి మరొక భవిష్యవాణి అందినది. అతడు ఒక కఠినమైన కష్టములో చిక్కుకొనునని తెలుపబడింది. కావున కొన్ని సంవత్సరాల తరువాత అతడు పక్షవాతమునకు గురి అయ్యెను. ఆ తరువాత అతని పరిస్థితి గూర్చి ఎవరికి తెలియదు.

61వ నిదర్శనము: నా సోదరుడు మిర్జా గులాం ఖాదర్ గారి మరణంను గూర్చి భవిష్యవాణి అందినది. అందులో నా కుమారుడు ఒకరు ఆ మరణం వలన బాధకు గురి అవ్వును అని కూడ తెలుపబడింది.......... ఈ భవిష్యవాణిని కూడ ముందుగానే ఆ ఆర్య సమాజానికి చెందిన షరంపత్‌కే వినిపించాను. ఆ దైవవాణి అర్థం ఏమిటనగా, మీ సోదరుని మరణం అకాలంలో, అనుకోకుండా సంభవించును. అది మీకు బాధను కల్గించును. ఈ దైవవాణి అందిన రోజు లేదా అంతకు ఒక్కరోజు ముందు షరంపత్ ఇంట్లో కుమారుడు జన్మించెను. అతనికి అతడు అమీన్ చంద్ అని నామకరణం చేసెను. అతడు నా వద్దకు వచ్చి నాకు ఒక కుమారుడు జన్మించాడు, అతనికి నేను అమీన్ చంద్ అని నామకరణం చేశానని కూడ తెలిపాడు. అందుకు నేను నాపై ఇప్పుడే ఒక దైవవాణి అందినది. అందులో ఈ విధముగా.........గలదు. కావున ఆ భవిష్యవాణి నీ కుమారుడు అమీన్ చెంద్‌ను గూర్చి అయితే కాదు కాదా!. అని నేను భయపడుచున్నాను. ఎందుకనగా నీవు నా వద్దకు అధికముగా వస్తూ పోతూ ఉంటావు. దైవవాణి కొన్ని సందర్భాలలో తమతో అనుబంధమును పెంచుకున్న వారిని గూర్చి కూడ అందుతుంది అని నేను తెలుపగానే అతడు భయపడెను. ఇంటికి వెళ్ళడంతోనే తన కుమారుని పేరును మార్చి వేసెను. అనగా అమీన్ చంద్‌కు బదులుగా గుల్ చంద్ అని నామకరణం చేసెను. ఆ బాలుడు నేటికి జీవించే ఉన్నాడు. నేడు ఏదో ఒక జిల్లా వ్యవహారాలను చక్కదిద్దు పనిలో ఉన్నాడు. ఆ తరువాత ఆ దైవవాణి నా సోదురుని గూర్చియేనని నాకు తెలుపడమైనది. ఆ తరువాత రెండు మూడు రోజుల తరువాత నా సోదరుడు అకాల మరణానికి, అనుకోకుండా గురి అయినాడు. నా కుమారునికి నా సోదరుని మరణం వలన చాలా బాధ కల్గింది. మొత్తానికి ఈ విధముగా కఠిన స్వభావుడైన ఆర్య సమాజపు షరంపత్ అను వ్యక్తి ఈ దైవవాణికి సాక్షిగా నిలిచాడు.

63వ నిదర్శనము: బరాయీనే అహ్మదియ్యలో అల్లాహ్ తాలా నా గూర్చి ఈ విధముగా భవిష్యవాణి చేసెను. "హత్య మొ॥ ఎత్తుగడల నుండి నేను నిన్ను కాపాడెదను." కావున నేటికి నాపై ఎన్నో సార్లు దాడులు జరిగినను అల్లాహ్ తాలా శత్రువుల పన్నాగాల నుండి నన్ను కాపాడెను.

**( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 231-234)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

దేవుని ప్రవక్తలను విశ్వసించడమే ఏకేశ్వరత్వంను విశ్వసించుటకు మూల కారణమగును, ఆ రెండింటి అనుబంధాలు ఒకదానితో మరొకటి విడదీయరానివి. ఏ వ్యక్తి అయితే ప్రవక్తను అనుసరించకుండానే దైవత్వంను పొందినట్లు వాగ్దానం చేయునో అతని వద్ద మూలుగు లేని కేవలం ఎండిపోయిన ఒక ఎముక మాత్రమే ఉన్నదన వచ్చును. మరియు అతని చేతులలో వెలుగులు జిమ్మని దీపం మాత్రమే ఉన్నదన వచ్చును. ఇదియేగాకుండా ఒకవ్యక్తి దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి ఎవ్వరు లేరని విశ్వసించి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను విముక్తి లభించునని ఆలోచించినచో, అటువంటి వ్యక్తి హృదయం చలణం లేనిదని, అంధకారంతో నిండినదని, అతనికి దైవత్వంను గూర్చి ఒక్క అక్షరం ముక్క కూడ తెలియదని అర్ధం చేసుకోవలెను..... ఎవరైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను కేవలం దేవుని ఏకత్వంను స్వీకరించినచో అతడు విముక్తి పొందుననే నమ్మకం కల్గినయుందురో వాస్తవానికి వారందరు అంతర్గంతగా మతభ్రష్ఠులే, వాస్తవానికి వారందరు ఇస్లాం యొక్క శత్రువులే, వారు తమ భ్రష్ఠత్వం కొరకు ఒక మార్గమును అన్వేషించు కొనుచున్నారు, ఇలాంటి వారిని ప్రోత్సహించడం ఏ ధర్మకర్తకు తగదు, విఛారకరమైన విషయం ఏమిటనగా, మా వ్యతిరేకులు మౌల్వీలుగా, విద్యా వేత్తలుగా భావించబడుచున్నను ఇలాంటి వారి చేష్టలకు ఆనంద పడిపోవుదురు. వాస్తవానికి వీరందరు ఏదో ఒక కారణంతో నా పేరు ప్రతిష్ఠలకు తలవంపులు చేకూర్చవలెననే అన్వేషణలోనే ఎల్లప్పుడు వేచి ఉండువారే. కాని దురదృష్ఠం ఏమనగా వారి లక్ష్యంలో ఎల్లప్పుడు వారు అపజయాన్నే చవిచూస్తున్నారు. ముందుగా వీరు నాపై మత బావ్యాత్వము ఫత్వాను తయారు చేయించిరి. సుమారు రెండు వందల మౌల్వీలు దానిపై సంతకాలు చేసి నన్ను మతభ్రష్ఠునిగా తీర్మానించిరి. అంతేగాకా అందులోని వారిలో కొందరు ఏకంగా మతభ్రష్ఠత్వంలో వీరు యూదులను, క్రైస్తవులను మించినవారని కూడ ఫత్వాలు జారి చేసిరి. అంతేగాకుండా వీరిని ముసల్మానుల స్మశాన వాటికలో ఖననం చేయనీయకూడదని కూడ ఫత్వాలు జారి చేసిరి. వారికి సలాములు చేయరాదు, వారితో చేతులు కలుపరాదు. వారి వెనుక నమాజ్ సల్పినచో అది నమాజ్‌గా భావించబడదు, పైగా నమాజ్ చదువువారు కూడ మతభ్రష్ఠులగుదురు. వీరు మత భ్రష్ఠులైనందున వీరిని మస్జిద్‌లో ప్రవేశించుటకు అనుమతించ కూడదు. మస్జిద్‌లు వారి వలన మలినమవును. ఒకవేళ ప్రవేశించినచో మస్జిద్‌లను కడుగవలెను. వారి సంపదను దోచుకోవడం సమంజసమే, వీరు హత్య చేయబడుటకు కూడ అర్హులే, ఎందుకనగా వీరు రక్తం ప్రవహింపజేయు మహ్దీ ఆగమనంను తిరస్కరించుచున్నారు, మరియు జిహాద్‌ను వ్యతిరేకించుచున్నారు, కాని వీరి ఈ ఫత్వాలన్ని జారి చేయబడి నప్పటికి వీరు మమ్ములను ఏమి చేయగల్గినారు, ఏ రోజున వీరు ఈ ఫత్వలను ప్రచురించి దేశంలో పంచిపెట్టినారో ఆ నాటికి నాచేతిలో పది మంది కూడ బైఅత్ చేయలేదు. కాని నేడు అల్లాహ్ అనుగ్రహంతో మూడు లక్షలకు పైగా బైఅత్ చేసినవారు ఉన్నారు. అంతేగాకా సత్యప్రియులు చాలా ఉత్సాహంతో ఈ జమాఅత్‌లో చేరుతున్నారు. విశ్వాసులకు భిన్నంగా అవిశ్వాసులకు దేవుడు ఈ విధముగానే సహాయంను అందించునా? అన్నింటిని మించి నేను ఇరవై కోట్ల ముసల్మానులను మతభ్రష్ఠులుగా నిర్ణయించినట్లు నాపై నిందలు మోపుచున్నారు, ఇంతకన్న పెద్ద అసత్యం మరొకటి గలదా? వాస్తవానికి మేము మతభ్రష్ఠత్వపు ఫత్వాలు జారియే చేయము. స్వయంగా వారి మౌల్వీలే మాకు వ్యతిరేకంగా ఫత్వాలు జారి చేసి పంజాబ్ మరియు భారతదేశ మంతయు వీరు మతభ్రష్ఠులని ఒక పీడనాన్ని సృష్ఠించిరి. ఆ ఫత్వాల వలన కొందరు మూర్ఖులు మాపట్ల తీవ్ర వ్యతిరేకతకు గురిఅయి మాతో సరిగా మాట్లాడడమే పాపంగా భావించి మాట్లాడడంను వదిలేసారు. ఏ మౌల్వీ అయిన లేదా ఏ వ్యతిరేకి అయిన లేదా మిద్దలపై ఆసీనులైన వారిలో ఎవరైన ఒక్కరు మేము ముందుగానే వారిని మతభ్రష్ఠులై నారని ఫత్వా జారిచేసినట్లు నిరూపించగలరా? ఒకవేళ ఎవరి వద్దనైన మేము మా వ్యతరేకులకన్న ముందుగా వారిని మతభ్రష్ఠులని ఫత్వా జరిచేసినట్లు ఒక కాగితమైన, ఒక ప్రకటణ అయినా, ఒక సంచికైన ఉన్నచో వాటిని చూపించగలరు. అలా కానిచో స్వయంగా మీరే ఆలోచించండి, మత భ్రష్ఠులమని మీరే ప్రకటించి ఆపై మేమే ముసల్మానులను మతభ్రష్ఠులైనారని ప్రకటించినట్లు మాపై నిందమోపడం ఎంతవరకు సమంజసం అగును. ఈ అన్యాయము, అసత్యము, వాస్తవానికి సుదూరపు నిందలు అన్ని కలపి మమ్ము ఎంతటి హృదయ ఆవేధనకు గురి చేయుచున్నానో వివేకవంతులు ఒక్కసారైన ఆలోచించలేరా? మరల వారు వారి ఫత్వాల వలన మమ్ములను మతభ్రష్ఠులుగా ప్రకటించి, ఆపై ఏవ్యక్తి అయితే ఒక ముసల్మానుడిని కాపిర్ అని నిర్ధారించునో వాస్తవానికి అవిశ్వాసం తిరిగి నిర్ధారించిన వారిపైనే పడుతుందనే విషయంపై కూడ విశ్వాసాన్ని కల్గియున్నప్పుడు వారి విశ్వాసం ప్రకారమే వారిని మేము కాఫిర్‌లని ప్రకటించే నైతిక హక్కు కూడ మాకు లేదా?

మొత్తానికి వారందరు కొన్ని రోజుల వరకు మేము కాఫిర్‌ల మనే అసత్యము తో వారి హృదయాలను సంతోషపర్చుకున్నారు. కాని వారి ఆ సంతోషం కొన్ని రోజులకే దూరమవడంతో, మరియు అల్లాహ్ తాలా అనుగ్రహంతో భారతదేశం మంతట మా జమాఅత్ వృద్ధి చెందుతు వ్యాపించడంతో దిక్కు తోచని స్థితిలో వారు మరో రకమైన పన్నాగాలను అన్వేషించడం ప్రారంభించారు.

అనాడు ఆ రోజులలోనే నా భవిష్యవాణి ప్రకారంగా ఎవరో ఒక వ్యక్తి ఆర్యాసమాజంకు చెందిన పండిత్ లేఖరాంను నిర్ధేశిత సమయంలోపే హత మార్చినప్పుడు ఏ మౌల్వీకి కూడ నా భవిష్యవాణి పూర్తి అయినదనే, ఇస్లాం స్వఛ్చత బహిర్గతమైనదనే ఆలోచనయే రాలేదు. అది కాకుండా వారు భవిష్యవాణి చేసిన వారిని ప్రభుత్వం ఎందుకు అదుపులోనికి తీసుకోవడం లేదని పదే పదే ప్రభుత్వానికి సూచనలు పంపేవారు. అయినను వారి ఆ కోరిక తీరకుండానే నీరు గారిపోయినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట మరల డాక్టర్ ఫాదిరి మార్టిన్ క్లర్క్ నాపై ఒక హత్యా నేరంను ఆరోపించడం జరిగినది, దీనితో మన వ్యతిరేకులకు ఎంతటి ఆనందం చేకూరినదనగా వారు వారి ఆనందంను దాచుకోలేకపోయారు, మరి కొందరు మస్జిద్‌లలో ఏకంగా సాష్టాంగములు చేయుచు నాకు ఉరి శిక్ష లేదా దానికి సమానమైన శిక్షను విధించాలని దు:ఆలు చేయసాగిరి. ఈ కోరికతో వారు ఎంతగా సాష్టాంగములు చేసినారనగా ఆ సాష్ఠాంగములతో వారి ముక్కులే అరిగిపోయినవి. కాని చివరికి ఏమి జరిగినది! నేను ముందే ప్రకటంచినట్లు అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం ఆ అసత్యకేసుల నుండి నన్ను చాలా గౌరవంగా విముక్తిడిని చేసెను. అంతేగాకా ఆ క్రైస్తవులపైన పరువునష్ఠ పరిహారం కోసం తిరిగి అభియోగం వేయుటకు కూడ అనుమతి లభించినది. చివరికి ఫలితం ఏమైనది? వారి అసత్య సంతోషాలలో కూడ మన వ్యతిరేక మౌల్వీలు, వారి అనుచరులు అందరు అపజయంనే చవి చూచిరి.

---

## ప్రత్యేక ప్రార్ధనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా తన అనుగ్రహమైన ఎమ్.టి.ఏ. ద్వారా జమాఅత్‌ను ఎంతగా అనుసంధానము చేసినాడనగా, వర్తమాన ఖలీఫా పర్యటనలు, జమాఅత్ కార్యక్రమాలు, వార్తలను గూర్చి తెలుసుకొనుటకు జమాఅత్ పత్రికలు, వార్తాల కోసం సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిన అవసరం లేదు. అన్ని విషయాలు వెను వెంటనే అందుచున్నవి. కార్యక్రమాలు అన్ని వీక్షిస్తూనే ఉన్నారు. జల్సా కార్యక్రమాలు, పాల్గొన్న వారి భావోద్రేకములు, వారి అభిప్రాయాలు, ఆలోచనలు అన్నియు జల్సా సమయంలోనే ప్రత్యక్షముగా వీక్షిస్తూనే ఉన్నారు.

అరబి వంశీకులైన ఒక ముస్లిం మిత్రులు ఖాలిద్ మియాద్ గారు రెడ్‌క్రాస్ సంస్థలో పని చేస్తుంటారు. వారు ఈ సంవత్సరం జర్మనీ సభలో పాల్గొనిరి. తమ అభిప్రాయములను తెలుపుచు వారిట్లనిరి. "ముస్లిమేతరులైన నా మిత్రులు ఇస్లాంలో చెలరేగుచున్న ద్వేషము, వివాదముల వలన చేసే ఆరోపణల గురించి నేను ఇస్లాం తరపున మాట్లాడలేకపోయేవాన్ని. నేటీ సభలోని ఈ జమాఅత్ పరస్పర ఐక్యత, ప్రేమానురాగము, సోదరభావమును చూచి, మీ ప్రజలలో ఖలీఫా పట్ల గల ప్రేమాభిమానము, విధేయతను చూచి నా తల గర్వముతో పైకి లేచినది. పరస్పరం శాంతి, గట్టి ఏర్పాట్లతో కూడిన ఒక జమాఅత్‌ను నేను నా కనులతో చూశాను. మీ ఉదాహరణను ముస్లిమేతరులైన నా మిత్రులకు తెలిపి ఇస్లాంపై చేయబడుచున్న విమర్శలకు సమాధానము ఇవ్వగలను."

మరో అహ్మదియేతర మిత్రులు మాహిర్ గారు తమ శ్రీమతితో కలిసి స్వంత ఖర్చులతో సభలో పాల్గొనిరి. వారిట్లనిరి. "అతిథులకు సేవలందించిన విధానం, ఆప్యాయతతో ప్రజలను కలుసే విధానం చూచిన తరువాత క్రింద పడుకోబెట్టినా, తినుటకు ఎండిపోయిన రొట్టెలు ఇచ్చినా మాకెలాంటి అభ్యంతరముండదని నేను తెలుపుచున్నాను. ఎందుకనగా మాకు ఇక్కడ లభించిన ప్రేమానురాగములు ప్రపంచములో మరెక్కడా లభించవు."

" మీ ప్రసంగం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అందులో మానవులను ప్రేమించు విధానం గలదు. పిల్లలు మంచి నీరు త్రాగిస్తున్నప్పుడు, ప్రేమగా మాట్లాడుతున్నప్పుడు ఎంతో ముచటగా ఉండేది. ఇలాంటి పిల్లలు కల్గిన జాతి భవిష్యత్తు ఎంతో ఉజ్వలముగా ఉంటుంది."

" ఖలీఫా గారు స్త్రీల హక్కులను గురించి ప్రసంగించిరి. నా దృష్టిలో ఇవి చాలా ఉత్తమమైన బోధనలు. పిల్లల క్రమశిక్షణలో తల్లుల పాత్రయే కీలకం, ఈ పాత్రను పోషించడంలో మహిళలు బాధ్యాతయుతులు. వారు తమ ప్రసంగములో మహిళల హక్కులను ఎంతో గొప్పగా వివరించారు. వారి ప్రసంగ సారంశమును నేను ఈ విధముగా తెలుపగలను. మహిళలు గూటి బాధ్యతలను నిర్వహించువారు, పురుషులు ఆ గూటిని కాపాడువారు. ఈ విషయమును నేను ఈ విధముగా అర్థం చేసుకున్నాను. అనగా పురుషులు కుటుంబానికి తలమానికమైనచో, మహిళలు ఆ తలకు మొండం లాంటి వారు. ఇరువురు ఒకరు లేకుండా మరొకరు ఉండలేరు. బైఅత్ కార్యక్రమము కూడ నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. సమయం ఆగిపోయినట్లు నేను భావించితిని. నలువైపుల ప్రజలే కనిపించసాగిరి. ఈ అద్భుత అవకాశంను ఎవరు వదులుకొనుటకు సిద్ధముగా లేకుండిరి. జమాఅత్ అహ్మదియ్య ఇమాం ఉన్నచోటుకే అన్ని మార్గాలు వెళ్ళి కలిసినవి. ఆ సమయంలో జల్సా ప్రాంగణం బయటి ప్రాంతమంతయు ఏడారిలా కనిపించసాగినది. బయట ఎవరు కూడ కనిపించలేదు."

అల్లాహ్ తాలా మనందరికి సేవ చేయు భాగ్యమును కల్పించుగాకా! రాబోవు సంవత్సరము ఉన్నత ప్రామాణికమును అనుసరించి జల్సాను నిర్వహించు భాగ్యమును కల్పించుగాకా!( ఆమీన్)

## సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 సెప్టెంబర్ 2017 (01 తబూఖ్ 1396 హి.షు) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తఆలా తన అనుగ్రహమైన ఎమ్.టి.ఏ. ద్వారా జమాఅత్‌ను ఎంతగా అనుసంధానము చేసినాడనగా, వర్తమాన ఖలీఫా పర్యటనలు, జమాఅత్ కార్యక్రమాలు, వార్తలను గూర్చి తెలుసుకొనుటకు జమాఅత్ పత్రికలు, వార్తాల కోసం సుదీర్ఘ కాలం నిరీక్షించవలసిన అవసరం లేదు. అన్ని విషయాలు వెను వెంటనే అందుచున్నవి. కార్యక్రమాలు అన్ని వీక్షిస్తూనే ఉన్నారు. జల్సా కార్యక్రమాలు, పాల్గొన్న వారి భావోద్రేకములు, వారి అభిప్రాయాలు, ఆలోచనలు అన్నియు జల్సా సమయంలోనే ప్రత్యక్షముగా వీక్షిస్తూనే ఉన్నారు.

మొత్తానికి కొన్ని రోజుల క్రితం జర్మనీ వార్షిక జల్సా జరిగిన విషయం అందిరికి తెలిసినదే. జల్సా నిర్వాహాణ గురించి గల అభిప్రాయాలను అనేకులు నాకు ఉత్తరాల ద్వారా తెలియపర్చారు. వివిధ దేశాల, ప్రాంతాల కార్యక్రమాలను గూర్చి వారి అభిప్రాయాలను వ్రాస్తూనే ఉంటారు. ప్రత్యేకించి నేను ఏ దేశానికైన, ప్రాంతానికైన వెళ్లినచో అక్కడి కార్యక్రమాలను గురించి కూడ వారి అభిప్రాయములను ప్రజలు ఉత్తరాల ద్వారా వ్యక్త పరుస్తూనే ఉంటారు. విభిన్న భావాలుండును. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌ను ఒక క్రమంలో పొందుపర్చి అందమైన గొలసు వలే తీర్చి దిద్దినందున ప్రతి వ్యక్తి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచు కీర్తించును. ఇందుకు మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపడంతో పాటు ఎమ్.టి.ఏ. కార్యరక్తలకు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. వీరందరు తెర చాటున ఉంటూ, ట్రాన్స్‌మిషన్‌లో కూర్చొని, ఇతర పనులను నిర్వర్తిస్తుంటారు. ఒక కార్యక్రమాన్ని రూపొందించుటకు అనేక మంది సేవకులు శ్రమిస్తుంటారు. మరి కొందరు కార్యకర్తలు నేను పర్యటణలకు వెళ్లినప్పుడు వారి సామాగ్రితో పాటు, కార్యక్రమాలను అనుసంధానము చేయు సామాగ్రిని కూడ తమ వెంట తీసుక వస్తూంటారు. వీరే గాకా ఏయే ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహించబడునో ఆయా ప్రాంతాల సేవకులు కూడ వారితో శ్రమించెదరు. జర్మనీలో కూడ ఒక శాశ్వత బృంధం, మరొక తాత్కాలిక బృంధం గలదు, వారు రకరకాల వినూత్నమైన, ఆసక్తి కరమైన కార్యక్రమాలను ప్రసారం చేస్తుంటారు. అల్లాహ్ తఆలా వారందరికి సత్ఫలితము నొసంగు గాక!. అల్లాహ్ తాలా ఎం.టి.ఏ కార్యకర్తలను అనుగ్రహించుగాకా?, వారికి మేము కూడ కృతజ్ఞతలు తెలియ జేయుచున్నామని అనేకులు నాకు లేఖలు వ్రాస్తున్నారు. అదే విధముగా వివిధ శాఖలలో పని చేయుచున్న కార్యకర్తలున్నారు. సభలో ఉచిత సేవలందిస్తారు, అతిథులకు రాత్రింబవళ్లు సేవలు చేస్తారు. ఇప్పుడు వీరి సంఖ్య వేలకు చేరినది. వీరిలో పురుషులు, స్త్రీలు, నవయుకులు, యువతులు, బాల బాలికలున్నారు. వీరు సేవా స్ఫూర్తి మనకు నేడు కేవలం అహ్మదియ్య జమాఅత్‌లో మాత్రమే కనిపించును. ఇందుకు ఒక ఉదాహరణను మనం యు.కే వార్షిక జల్సాలోనే చూశాము. ఆ స్ఫూర్తినే నేడు మనం మరల జర్మనీ వార్షిక సభలో చూస్తున్నాము. కనుక నిస్వార్థముగా, కేవలం దేవుని ప్రీతిని ఆకాంక్షిస్తూ సేవలందిస్తున్న ఈ

సేవకులకు జల్సాలో పాల్గొన్న వారందరు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపవలెను. ఈ కార్యకర్తలే అహ్మదీయేతరులకు, ముస్లిమేతరులకు తమ సేవల ద్వారా నిశబ్ధ ప్రచారం చేస్తున్న వారగుదురు.

జల్సా కార్యక్రమాలను ఎం.టి. ఏ ద్వారా ప్రత్యక్షముగా వీక్షించిన వారందరు ఆయా కార్యక్రమాలను నుండి ప్రయోజనంను పొందుచూ, ఆనందించుతూ వారి వారి అభిప్రాయాలను వ్రాసి పంపుతున్నారు. కాని ఇతర కులాల, జాతుల నుండి అతిథులుగా వచ్చిన వారి ఉద్వేగములు, అభిప్రాయములు, అదే విధముగా సేవకుల సేవా దృక్పథంలను గూర్చి ఎం.టి.ఏలో చూపించడం జరుగదు. వీటిని గూర్చికి ఎవరికి సరిగా తెలియదు. ఈ కార్యకర్తలు తమ డ్యూటిలను గాకుండా వారు నిర్వర్తిస్తున్న ఒక మబల్లిఫ్ బాధ్యతలను కూడ ఎం.టి. ఏ ద్వారా చూపించడం జరగదు. అదే విధముగా కార్యక్రమాలను రూపొందించు వారు ఈ విషయాలను గూర్చి ప్రస్తావించరు.

అదే విధముగా జల్సాలో పాల్గొన్న అహ్మదీయులు కూడ ఒక మంచి ప్రభావాన్ని అతిథిలపై వేస్తుంటారు. ఆ ప్రభావంను గూర్చి అతిథులు తరువాత తెలియ జేస్తుంటారు. అందుకే వారి మనోభావాలను, వారి ఆలోచలను వారి సేవలను గూర్చి మీకు తప్పక తెలియపర్చాలి. జల్సా వాతవరణం ఏ విధముగా ఇతరులపై ప్రభావం చూపుతుందో ప్రపంచములో ఉన్న అహ్మదీయులందరికి తెలియజేయుట కోసం మరియు జల్సాలో పాల్గొను వారి నడవడిక, సేవకుల సేవా దృక్పథం వలన ఇతరులు ఏ విధముగా ఇస్లాం స్వచ్ఛమైన బోధనలకు ఆకర్షితులవుచున్నారో తెలియపర్చుటకు నేను ఆయా ప్రభావాలను, ఇతరుల అభిప్రాయాలను మీ ముందు ప్రస్తావిస్తూ ఉంటాను. ఇప్పుడు నేను ఆ క్రమంలోనే వివిధ దేశాల నుండి పాల్గొన్న అతిథుల అభిప్రాయాలను మీ ముందు తెలియపరుస్తాను. ఫలితముగా జల్సా శుభములను గూర్చి అహ్మదీయులందరికి తెలియును. ఈ విధముగా అల్లాహ్ తాలాకు అధికముగా కృతజ్ఞతలు తెలుపు అవకాశం మనకు లభించవచ్చును. పైగా మన ప్రవర్తనలను మెరుగుపరచుకొనుట వైపు మనము దృష్టి సారించవచ్చును.

అరబి వంశీకులైన ఒక ముస్లిం మిత్రులు ఖాలిద్ మియాద్ గారు రెడ్‌క్రాస్ సంస్థలో పని చేస్తుంటారు. వారు ఈ సంవత్సరం జర్మనీ సభలో పాల్గొనిరి. తమ అభిప్రాయములను తెలుపుచు వారిట్లనిరి. "ముస్లిమేతరులైన నా మిత్రులు ఇస్లాంలో చెలరేగుచున్న ద్వేషము, వివాదముల వలన చేసే ఆరోపణల గురించి నేను ఇస్లాం తరపున మాట్లాడలేకపోయేవాన్ని. నేటీ సభలోని ఈ జమాఅత్ పరస్పర ఐక్యత, ప్రేమానురాగము, సోదరభావమును చూచి, మీ ప్రజలలో ఖలీఫా పట్ల గల ప్రేమాభిమానము, విధేయతను చూచి నా తల గర్వముతో పైకి లేచినది. పరస్పరం శాంతి, గట్టి ఏర్పాట్లతో కూడిన ఒక జమాఅత్‌ను నేను నా కనులతో చూశాను. మీ ఉదాహరణను ముస్లిమేతరులైన నా మిత్రులకు తెలిపి ఇస్లాంపై చేయబడుచున్న విమర్శలకు సమాధానము ఇవ్వగలను."

సభలో పాల్గొనిన ఒక జర్మన్ మిత్రులు మషాయిల్ ఫీచర్ గారిట్లు తెలిపిరి. "జల్సాలో పాల్గొనుటకు ముందు అహ్మదీయులు శాంతిని కోరువారు అని నేను పత్రికలలో చదువే వాడిని. అప్పుడు శాంతిని కోరు సంస్థలు అనేకముగా ఉన్నాయి కదా అని సంశయిస్తుండే వాడిని. కాని నేడు జల్సాలో పాల్గొనడం వలన శాంతికి ఆచారణాత్మకమైన మీ నిదర్శనాన్ని నేను నా కన్నులతో వీక్షించాను. ఇక్కడి వారు శాంతి, సామరస్యాలతో జీవించడమే గాకుండా ఇక్కడికి వచ్చు వారి పట్ల కూడ ప్రేమాభిమానాలతో స్వాగతం పలుకుచున్నారు. ఇంత భారి స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశం ఇంత ప్రశాంతముగా కొనసాగడం నిజముగా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. సాధారణముగా ఎక్కడైనా 500 మంది ఏకమైనచో అసౌకర్యము వలన అల్లరి ఎర్పడుతుంది. నేను మీ సభలో పాల్గొని, మీ శాంతియుత వాతావరణమును చూచి శాంతి పట్ల మీ ప్రకటనను ధృవీకరించుచున్నాను."

సభలో పాల్గొనిన మరొక అతిథురాలు మరాజి ఒగల్లా గారు, చాలా కాలం నుండి వీరికి జమాఅత్‌ను గూర్చి అవగాహన కలదు. జల్సా సమయంలో వీరు బైఅత్ కార్యక్రమమును కూడ తిలకించిరి. తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " జమాఅత్‌ను గూర్చి నాలో గల సంశయములన్ని ఒక్కొక్కటి నివృత్తి అయినాను. ఇకపై నేను అతిథురాలిగా వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. అతి త్వరలో నేను కూడ బైఅత్ చేసి జమాఅత్‌లో చేరాలనే ఆకాంక్ష నాలో చెలరేగుతుంది."

దక్షిణ అమెరికాకు చెందిన ఒక మహిళ మారియ జోజె గారు ప్రస్తుతం విద్యాభ్యాసం కోసం బెర్లిన్‌లో ఉంటున్నారు. మన జల్సాలో పాల్గొన్నవారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి: " గతంలో నేను ఎన్నడు ఇస్లాంను గూర్చి లేదా అహ్మదియ్యత్‌ను గూర్చి ఎక్కడ వినలేదు. పిరా గోయేకు చెందిన మురబ్బి గారి భార్య వలన నాకు జమాఅత్ అహ్మదియ్యను గూర్చి తెలిసింది. అంతేగాకా ఈ రోజులలో జర్మనిలో వార్షిక జల్సా నిర్వహించ బడుతుందని కూడ తెలుసుకున్నాను. అందుకే నేను ఇక్కడి జల్సాలో పాల్గొనుటకు వచ్చాను. ఇక్కడ వివిధ రకాల జాతులకు, వంశములకు, రంగులకు చెందిన ప్రజలు సమావేశమైనను ఐక్యతతో ఉంటూ నలు వైపుల శాంతి, సామరస్య వాతావరణమును నెలకొల్పుటను చూచి నేను ఆశ్చర్యానికి లోనైనాను. అందరూ సంతృప్తిగా ఉన్నారు. ఎవరికి ఎలాంటి భయము లేదు. ఇలాంటి శాంతియుత సభలో పాల్గొనడం నాకు ఒక నూతన అనుభవమును ఇచ్చినది. బర్లిన్‌నకు తిరిగి వెళ్ళిన తరువాత అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ను నిర్వాహకులను సంప్రదించి ఈ జమాఅత్ పట్ల గల నా అనుబంధమును మరింత దృఢపరచుకోవాలని నేను కోరుకుంటున్నాను. మీ ఈ జల్సాలో పాల్గొనందుకు నాకు మనస్సుతృప్తి కలిగినది.

మెసిడోనియాకు చెందిన ఒక సోషల్ వెల్ఫేర్ సంస్థలో సేవలందించే ముగ్గురు మహిళలు కూడ జల్సాలో పాల్గొనిరి. వారిలో ఒకరిట్లనిరి. "మెసిడోనియాలో మా చుట్టు ప్రక్కల అనేక మంది ముస్లింలు ఉన్నారు. కాని ఇస్లాం యొక్క ఈ నడవడిక, జీవనశైలిని మేము వారిలో ఎన్నడు చూడలేదు. మేము మీ సభ్యులను, మీ బోధనలను, మీ నాయకత్వమును తిలకించాము. అక్కడి ముస్లిములకు మీ పరిచయం చేయాలనే భావనతో మేము తిరిగిపోవుచున్నాము." మరల ఇట్లనిరి:" ఈ జమాఅత్, దీని సభలు ఇతర ముస్లిముల కొరకు ఆదర్శము. ఇంతటి శాంతియుత బోధన, ఇలాంటి క్రమశిక్షణ గల ఈ జమాఅత్ అంతర్జాతీయ స్థాయిలో కూడ ముస్లిములకు ప్రాతినిధ్యము వహించాలి. ఈ సంవత్సరము మేము ఒకరి ఆహ్వానం మేరకు ఈ జల్సాలో పాల్గొన్నాము. కాని వచ్చే సంవత్సరము మేము కూడ కొందరు అతిథిలను మా వెంట తీసుక వచ్చెదమే నమ్మకం మాకు గలదు. మెసిడోనియా వెళ్ళి మేము అక్కడి ముస్లింలకు మీ జమాఅత్‌ను పరిచయం చేయుదుము."

చూడండి అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ ప్రచార మార్గాలను తెరుస్తుంటాడు.

నేటోవియా నుండి కూడ ఒక క్రైస్తవ మిత్రుడు మన జల్సాలో పాల్గొనిరి, వారు విద్యానభ్యసిస్తున్నారు, ధార్మిక వ్యవస్థపై ఆధ్యాయం చేయుటలో ఆసక్తి గలవారు, వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " నేను ధార్మిక విషయాలను తెలుసుకొనుటలో అధికముగా ఆసక్తిని కనబర్చుతాను. అందువలనే నేను మీ జమాఅత్ బోధనలను గూర్చి తెలుసుకున్నాను. నేడు ఆ బోధనలకు అనువైన ఆచరణలను నా కన్నులతో వీక్షిస్తున్నాను. మీ బోధనలు, మీ ఆచరణ వ్యవహారములు నన్ను ఆకట్టుకున్నాయి. జల్సాలో పాల్గొన్న వారందరిలో ఒక ఆధ్యాత్మిక సంతృప్తిని నేను గ్రహించాను. "

కావున జల్సాలో పాల్గొనే అహ్మదీయుల ఈ ఆధ్యాత్మిక సంతృప్తి కేవలం తాత్కాలికముగా, మరియు జల్సా వరకే పరిమితం కాకుండా శాశ్వతముగా వారి జీవితంలో కేంద్రీకృతమైపోవాలి.

నేటోవియా నుండి వచ్చిన ఒక మహిళ జర్నలిస్టు ఆగస్టిన్ గారిట్లు వ్రాసిరి. "గత 6 నెలల నుండి ఇస్లాంలో గల వర్గముల గురించి నేనొక ప్రాజెక్టులో పని చేయుచున్నాను. ఈ క్రమంలోనే నేను ఇస్తాంబుల్ కూడ వెళ్లాను. అక్కడ వివిధ ఇస్లామీయ వర్గములతో సంప్రదింపులు జరిపాను, కాని ఇక్కడ అహ్మదియ్య జమాఅత్ ఇమామ్‌ను చూచిన తరువాత నాలో కల్గిన మనో భావాలను వ్యక్తపర్చుటకు నా వద్ద పదాలు లేవు. నేను వారితో భేటి అయినప్పుడు (వీరు నాతో భేటి అయ్యారు) నేడు ప్రపంచములో గల ముల్లా ఇయత్ మరియు తీవ్రవాదానికి తగిన నివారణ చర్యలు ఏమిటి? అని నేను వారిని ప్రశ్నించితిని. కాని వారు ఈ కఠిన ప్రశ్నకు కేవలం రెండు పదాలలోనే అనగా ఈ సమస్యకు తగిన పరిష్కారం ఒకటి స్వచ్ఛమైన బోధనలు, క్రమశిక్షణ. రెండవది వారికి స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను అభ్యసింపజేయడం. అని సమాధానంను ఇచ్చిరి." మరల వారిట్లనిరి: " వాస్తవానికి ఈ సమస్యకు సరైన పరిష్కారం ప్రపంచమునకు స్వచ్ఛమైన బోధనలను అందించడం. "

ఈ స్వచ్ఛమైన బోధనల అవగాహనను కేవలం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియతమ శిష్యుడు నేడు మనకు అందించెను. మనకు ఈ బోధనలను బోధించిరి.

నెటోవియా నుండి ఖుర్తుబా విశ్వవిద్యాలయముపు మహిళ ప్రొఫెసర్ లోలి డయాన్ గారు సభలో పాల్గొని తమ అభిప్రాయములను తెలుపుచు ఇట్లు వ్రాసిరి: " నేను జీవితములో మొదటిసారి ముస్లిముల ఇంత పెద్ద సభలో పాల్గొన్నాను. నేను అహ్మదియ్య జమాఅత్ ఇమామ్‌ను మొదటిసారి దగ్గరి నుండి చూచినప్పుడు నాకొక విచిత్రమైన అనుభవము ఎదురైనది. ఆ క్షణం నాకు జీవితాంతం గుర్తుండిపోవును. నా పదాలు నా మనోభావాలకు సహకరించడం లేదు. ఈ జమాఅత్ మరియు జమాఅత్ ఖలీఫా గారు ఇతర ముస్లిం వర్గీయుల కన్న పూర్తిగా భిన్నముగా గలరని నేను విశ్వసిస్తున్నాను. పైగా నా మన స్ఫూర్తితో ఈ భేదాన్ని గ్రహించాను. "

జల్సాలో పాల్గొన్న ప్రతి అహ్మది వారిపై ఒక మంచి ప్రభావాన్ని వేయడం జరిగింది.

ఈ సంవత్సరం బోసిన్యా నుండి 46 మంది సభ్యుల గల ఒక బృందము జల్సాలో పాల్గొన్నది. వారిలో 18 మంది అహ్మదీయులు కాగా, మిగతా 28 మంది అహ్మదియ్యత్‌ను అధ్యాయము చేయుచున్నవారు. వారిలో ఎన్.జి.ఓ కు అధ్యక్షురాలైన ఒక అతిథురాలు యాస్మీన్ గారు కూడ ఉన్నారు. వీరికి కొంత కాలం క్రిందనే జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయడమైనది. ఫలితముగా వీరు జల్సాలో పాల్గొనుటకు తమకారులో స్వయముగా 1200 కిలో మీటర్ల దూరాన్ని ప్రయాణించి వచ్చిరి. వారిట్లు తెల్పిరి: " ఇంత భారి స్థాయిలో ఏర్పాటు చేసిన సభను చూడగానే వీరెటువంటి ప్రజలని నాకు ఆశ్చర్యము కలిగినది. జల్సా ఏర్పాట్లలో నాకెక్కడ ఎలాంటి లోపము కనిపించలేదు."

కార్యకర్తల, సేవకుల సేవా దృక్పథంను చూసి అతిథులు ప్రభావితులు కాకుండా ఉండలేక పోయారు.

బోసిన్యాలోని రోమన్ కమ్యూనిటికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, మేధావులు, టోజ్లా నగర కౌన్సిలర్ గారు అయిన నజాత్ గారిట్లనిరి. "జల్సా ఏర్పాట్లన్ని చాలా మెరుగ్గా ఉన్నాయి. గతంలో నేనెప్పుడు ఇలాంటి ఏ కార్యక్రమములో పాల్గొనలేదు. ఈ సభ నా కొరకు ఎన్నో రకాలుగా గుణపాఠం నేర్పినది. సేవకులను చూచి వీరు ఎంతో పటిష్ట విశ్వాసంను కల్గిన వారని, వీరి మాటలు, ఆచరణలు ఒకే రకంగా ఉన్నందునే వీరి ప్రగతి చెందు రహస్యమని, వీరిలో ఈ స్ఫూర్తి ఏర్పడుటకు కారణం వీరు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడమేనని నేను గ్రహించాను." ఇలాంటి వారు మన జల్సాలలో పాల్గొన్నచో ఖిలాఫత్ పట్ల గల వీరి అనుమానములు, భయాందోళనలు నెమ్మది నెమ్మదిగా దూరమైపోతుంటాయి. అందుకే అహ్మదీయులందరు, సేవకులందరు ఈ ప్రేరేపిత స్ఫూర్తిని ఎల్లప్పుడు కల్గి ఉండాలి. దానిని కాపాడుకోవాలి.

మరో అహ్మదియేతర మిత్రులు మాహిర్ గారు తమ శ్రీమతితో కలిసి స్వంత ఖర్చులతో సభలో పాల్గొనిరి. వారిట్లనిరి. "అతిథులకు సేవలందించిన విధానం, ఆప్యాయతతో ప్రజలను కలుసే విధానం చూచిన తరువాత క్రింద పడుకోబెట్టినా, తినుటకు ఎండిపోయిన రొట్టెలు ఇచ్చినా మాకెలాంటి అభ్యంతరముండదని నేను తెలుపుచున్నాను. ఎందుకనగా మాకు ఇక్కడ లభించిన ప్రేమానురాగములు ప్రపంచములో మరెక్కడా లభించవు."

బోసినియా నుండి జల్సాలో పాల్గొన్న మరొక అతిథురాలు దయాన గారు వృత్తి పరంగా నర్సుగా ఉన్నప్పటికి వారు జమాఅత్‌తో, జమాఅత్ సభ్యుల కుటుంబీకులతో ఒక కుటుంబ సభ్యురాలుగానే నడుచుకుటుంది, బోసినియాలో నిర్వహిజంచే జమాఅత్ కార్యక్రాలకు భర్త, కుమారులతో కలసి హాజరవుతు ఉంటారు. ఎంతో చేయుతను అందిస్తుంది. వీరు తమ భర్త మరియు తల్లి దండ్రులతో కలసి వారి ఖర్చులను వారే భరిస్తూ జల్సాలో పాల్గొనుటకు ఇక్కడికి వచ్చిరి. వారు తమ అభిప్రాయమును ఇట్లు వ్యక్తపర్చిరి: "జల్సా ఏర్పాట్లన్నియు చాలా మేరుగ్గా నిర్వహించారు. మాకోసం కష్టపడుచున్న, శ్రమిస్తున్న ఆ స్వచ్ఛమైన సేవకులను చూసినచో మాకే సిగ్గు వేసేది."

మొదటి సారి సభలో పాల్గొన్న ఒక అతిథి అమీర్ గారిపై సభ పరిసరాలు చాలా అనుకూల ప్రభావము చూపెను. వారిట్లనిరి. " నేను మా ప్రాంతానికి తిరిగి వెళ్లిన తరువాత ఈ సందేశాన్ని అందిస్తాను. నా మనో భావాలను నేను చెప్పలేక పోతున్నాను. ఈ భావాలను కేవలం ఆస్వాదించవచ్చును కాని వ్యక్తపర్చలేము. కనుక ఈ స్వర్గసీమలో ప్రతి ఒక్కరు కొన్ని రోజులను గడపవలెను. తద్వారా నిజమైన స్వర్గము గురించి అతనికి నమ్మకము కలుగును."

వీరి మనో భావాలను విన్న తరువాత మనలో సమస్యలను సృష్టించు వారికి, పరస్పరం విద్వేషాలను రెచ్చగొట్టు వారికి, తగాదలను సృష్టించు వారికి కొంచమైన సిగ్గు కలగాలి. ఇకపై నైన పరస్పరం ప్రేమాభిమానాలతో వ్యవహరించాలి.

ఈ సంవత్సరం బల్గారియా నుండి 52 మందితో కూడిన ఒక బృందము సభలో పాల్గొనెను. వీరిలో 20 మంది అహ్మదీయులుకాగా మిగతా వారు అహ్మదియేతరులు. బస్సు ద్వారా సుమారు 23 గంటల ప్రయాణం చేసి జర్మని జల్సాలో పాల్గొన్నారు. ఈ బృందంలో వ్యాపారులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు, సామాన్య జీవితము గడిపే సభ్యులు కూడ యుండిరి. వారిలో నౌవాసి అనే మహిళ ఇట్లనిరి. " నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొనుచున్నాను. బల్గారియాలోని అహ్మదీయుల ద్వారా ఈ జల్సాకు చెందిన చాలా విషయాలను గూర్చి అనగా ఈ జల్సాలో వివిధ జాతులకు చెందిన వారందరు ఏకమవుతారు వంటివి విన్నాను. ఈ జల్సాలో ప్రతి ఒక్కరు మరొకరితో ప్రేమానురాగాలతో వ్యవహరిస్తున్నారు. మానవుడు తన జీవితమును మార్చుకో దలచినచో జల్సాలో పాల్గొనవలెను. నేను ఇక్కడ ఎంతో నేర్చుకున్నాను. కాని రెండు విషయములను తప్పక చెప్పదలచితిని. మొదటిది ఇక్కడ అల్లాహ్‌ను ఆరాధించడంను గూర్చి తెలుపడం జరుగుతుంది. రెండవది, ఇతరులను ఏ విధముగా గౌరవించాలో కూడ నేర్పబడుతుంది."

బల్గారియాలో కూడ జమాఅత్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడినది. అక్కడి అహ్మదీయులు అహ్మదీయేతర ఉలమాల నుండి తీవ్రమైన వ్యతిరేకతను ఎదర్కొనుచున్నారు. అక్కడి ప్రభుత్వం కూడ అహ్మదీయేతర ఉలమాల ప్రభావానికి గురి అయినది. అందుకే బల్గారియా జమాఅత్ కోసం ప్రత్యేకించి దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అక్కడి పరిస్తితులను చక్కదిద్దుగాకా!, జమాఅత్ రిజిస్ట్రేషన్‌ను పునరుద్దరింపజేయును గాకా!, స్వతంత్రముగా ప్రచారము చేసుకునే అవకాశంను మరియు జమాఅత్ కార్యక్రమాలను బాహ్యాముగా నిర్వహించుకొను అవకాశములను అల్లాహ్ తాలా మనకు మరల కల్పించు గాకా!.

బల్గారియా బృందములోని ఒక అతిథి షఫిక్‌వానిల్ గారిట్లనిరి. "నేను మొదటి సారి ఇంతటి శుభప్రధమైన కార్యక్రమములో పాల్గొన్నాను. పదాలలో వర్ణించడం సాధ్యము కాదు. కేవలం అహ్మదీయులే శాంతిని స్థాపించుటను నేర్పుదురు, ఇతరులను గౌరవించుటను నేర్పుదురు మరియు ప్రపంచమును స్వర్గసీమగా మార్చుదురు అని ఇక్కడికి వచ్చిన తరువాత నేను గ్రహించాను. నిజానికి ఇక్కడ జీవిత పరమార్థం లభించును. ఈ పరమార్థమే మానవునికి ఒక నూతన జీవితమును అందించును. నిజమైన ఇస్లాం అహ్మదియ్యతేనని, వీరే ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయుచున్నారని నేను జీవితాంతం ప్రజలందరికి తెలుపెదను." తమ గూర్చి వీరు దుఆలను యాచించిరి.

మరల మన జల్సాలో పాల్గొన్న మరొక అతిథి డి మెరవ్ గారు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఇట్లనిరి: " మీ ప్రసంగం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అందులో మానవులను ప్రేమించు విధానం గలదు. పిల్లలు మంచి నీరు త్రాగిస్తున్నప్పుడు, ప్రేమగా మాట్లాడుతున్నప్పుడు ఎంతో ముచటగా ఉండేది. ఇలాంటి పిల్లలు కల్గిన జాతి భవిష్యత్తు ఎంతో ఉజ్వలముగా ఉంటుంది."

సైకాలోజి లెక్చరర్‌గా పని చేస్తున్న ఒక క్రైస్తవ మహిళ అతిథురాలు ఇట్లనిరి. " నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. ఇది ఒక మహిమ గల జల్సా. ఇక్కడ ప్రేమాభిరాగాలు, గౌరవ మర్యాధులు లభించును. నేను ఎలాంటి తగాదలను ఇక్కడ చూడలేదు. ప్రతి ఒక్కరు ఇతరుల సేవలో నిమగ్నమైపోయారు. చిరునవ్వు చిందిస్తూ పలుకరిస్తున్నారు. నేను పథ్యము చేయుచున్నాను, ఇన్ని వేల మందిలో కూడ నా పథ్యమునకు అనుగుణమైన భోజనమును నాకు అందించడం జరుగుతుంది. అనారోగ్యమునకు గురి కాగానే వెంటనే మందులు అందిస్తున్నారు. ప్రముఖులు అని ఎవరిని ప్రత్యేకముగా చూడకుండ అందరిని సమానముగా చూస్తున్నారు. జుమా ప్రసంగం నన్ను చాలా ప్రభావితం చేసింది. మానవునితో ఆప్యాయతతో, క్షమాగుణంగా, ఒకరు మరొకరికి సహాయపడడం, ఇతరుల లోపాలను కప్పిపుచ్చడమే గాకా వారి కొరకు దుఆ చేయడం వంటి విషయాలను ఎన్నోంటినో ఖలీఫా గారు బోధించిరి. ప్రపంచమంతా నేడు ఖలీఫా గారి ప్రసంగమును విన్నచో ఎంత భాగుండును అని నేను ఆలోచిస్తున్నాను. ఒకవేళ ప్రపంచము సన్మార్గములో పయనించ దలచినచో ఈ పిలుపును వినవలసినదే. మీ బోధనలను ఆచరించవలసిందే."

ఘని బసావుకు చెందిన అబూబకర్ అనే ఒక యువకుడు పోర్తుగాల్‌లో పబ్లిక్ సెక్యూరుటిలో ఎం.ఏ చేయుచున్నాడు. యునివర్సిటీలో విద్యనభ్యసిస్తున్నాడు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి: " జల్సాలో ఏర్పాటు చేసిన సెక్యూరిటి వ్యవస్థను చూసి నేను ఎంతో గానో ఆశ్చర్యపోయాను. సెక్యూరిటి వ్యవస్థ ఎంతో అమోఘముగా నిర్వహించ బడుచున్నది. 40 వేల మంది జనాభను అదుపుచేయడం అది కూడ పోలీసుల సహాయం లేకుండా సాధరణమైన విషయం కాదు. ఇంత భారి జనాభను అదుపు చేయడం ఒక అసిస్టెంట్‌కు ఆఫ్ కమిష్నర్‌కు కూడ సాధ్యము కాదు. ఇంట జనాభ ఏకమైనప్పుడు అల్లరులు, గొడవలు, తగాదలు, అరాచాకాలు ఏవో ఒకటి ఏర్పడడం సహజం, కాని ఇక్కడ నేను పోలీసులను ఆనవాళ్ళ కోసమైన చూడలేదు. పైగా ఎలాంటి గోడవలు అల్లరులు చెల రేగలేదు. పైగా అందరు ప్రేమాను రాగాలతో, సోదరభావంతో వ్యవహరించడమే నాకు కనిపించినది. ఈ విషయం నా మదిలో చెరగని ముద్రను వేసింది. "

మెసిడోనియా నుండి 65 మంది సభ్యుల గల ఒక బృందము సభలో పాల్గొనెను. వీరిలో వివిధ 4 టెలివిజన్ చానల్ల కు చెందిన ఐదుగురు ప్రతినిధులు కూడ యుండిరి. మరో ముగ్గురు ప్రాంతీయ టి.వి. ప్రతినిధులు కూడ ఉండిరి. ఒక జాతీయ టెలివిజన్ ప్రతినిధి కూడ యుండెను. జర్నలిస్టులు వార్షిక సభను రికార్డింగ్ చేశారు. వివిధ వ్యక్తులను ఇంటర్వ్యూ చేశారు. 28వ తేదిన వారు నాతో భేటి అయినారు. మేము చేసిన ఈ రికార్డింగ్‌ను ఒక డాక్యుమెంటరీ రూపంలో చూపుతామని వారు తెల్పిరి. వీరిలో 32 మంది క్రైస్తవ మిత్రులు ఉండగా 23 మంది అహ్మదీయులు, 10 మంది అహ్మదియేతర మిత్రులుండిరి. చివరి రోజు ఒకరు బైఅత్ కూడ చేసిరి.

మెసిడోనియాలోని బ్రేవో నగరం నుండి వచ్చిన ఒక మహిళా అతిథురాలు, వృత్తి పరముగా న్యాయవాదురాలైన బ్లాగ్‌చా బ్రేన్సుస్కా గారిట్లనిరి: " నేను మొదటి సారిగా మీ జల్సాలో పాల్గొన్నాను, ఏర్పాట్లన్నియు చాలా చక్కగా ఉన్నవి, ఎలాంటి లోపాలు కనిపంచలేదు." మరల నాతో ఇట్లనిరి: "మీ ఉపన్యాసములు నన్నెంతగానో ప్రభావితం చేసినవి. ఇస్లాం అసలు ఉద్దేశము శాంతియే తప్ప యుద్ధము కాదని ఈ ఉపన్యాసముల ద్వారనే నాకు తెలిసినది. వాస్తవానికి ఇస్లాం ధర్మము ప్రజలకు జీవిత ప్రాథమిక సూత్రానే బోధిస్తుంది. ఒక అహర్లదకరమైన సమాజ నిర్మాణానికి ఎలాంటి ఆచరణలు కావాలో తెల్పుతుంది. మంచి జయించాలి, చెడు నశించాలని ఇస్లాం మనకు నేర్పుతుంది. మొత్తానికి ఇవే ఇస్లాం బోధనలు. మనము ఈ బోధనలను ఆచరించినచో యుద్ధము సంభవించకుండానే ప్రపంచములో శాంతి, సామరస్యత ఏర్పడును."

మరల వారిట్లనిరి: " మరల ఖలీఫా గారు స్త్రీల హక్కులను గురించి ప్రసంగించిరి. నా దృష్టిలో ఇవి చాలా ఉత్తమమైన బోధనలు. పిల్లల క్రమశిక్షణలో తల్లుల పాత్రయే కీలకం, ఈ పాత్రను పోషించడంలో మహిళలు బాధ్యాతయుతులు. వారు తమ ప్రసంగములో మహిళల హక్కులను ఎంతో గొప్పగా వివరించారు. వారి ప్రసంగ సారంశమును నేను ఈ విధముగా తెలుపగలను. మహిళలు గూటి బాధ్యతలను నిర్వహించువారు, పురుషులు ఆ గూటిని కాపాడువారు. ఈ విషయమును నేను ఈ విధముగా అర్థం చేసుకున్నాను. అనగా పురుషులు కుటుంబానికి తలమానికమైనచో, మహిళలు ఆ తలకు మొండం లాంటి వారు. ఇరువురు ఒకరు లేకుండా మరొకరు ఉండలేరు. బైఅత్ కార్యక్రమము కూడ నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. సమయం ఆగిపోయినట్లు నేను భావించితిని. నలువైపుల ప్రజలే కనిపించసాగిరి. ఈ అద్భుత అవకాశంను ఎవరు వదులుకొనుటకు సిద్ధముగా లేకుండిరి. జమాఅత్ అహ్మదియ్య ఇమాం ఉన్నచోటుకే అన్ని మార్గాలు వెళ్ళి కలిసినవి. ఆ సమయంలో జల్సా ప్రాంగణం బయటి ప్రాంతమంతయు ఏడారిలా కనిపించసాగినది. బయట ఎవరు కూడ కనిపించలేదు."

ఇది జర్మని వారు సంతోషించదగిన విషయం ఏమి కాదు. ఎందుకనగా ఈ విషయంలో నాకు కొన్ని పిర్యాధులు అందినవి. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని కప్పిపుచ్చి కనికరించాడు. కాని క్రమ శిక్షణా శాఖ వారు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. రాబోవు జల్సాలలో వాస్తవానికి జల్సా ప్రాంగణం తప్ప మిగితా ప్రాంతమంతయు ఎడారిగానే కనిపించాలి. ఎందుకనగా జల్సా సమయంలో ప్రజలు బయట తిరుగుచున్నారని పిర్యాధులు అందినవి. ఎం.టి.ఏ వారు కూడ వారిని చూపించారు. వాస్తవాన్ని చూపించడం మంచిదే, కాని జల్సా సమయంలో దృష్టి మొత్తము కేవలం జల్సా ప్రసారాలపైనే కేంద్రీకరించాలి. ఈ ఎం.టి.ఏ వలన జల్సా నిర్వహణలో జరిగిన తప్పిదము బహుశా అధికులకు తెలిసే ఉంటుంది.

మరల వారిట్లనిరి: " జల్సా వలన నేను ఇస్లాం గురించి గల నా పరిజ్ఞానాన్ని ఎంతగానో వృద్ధి చేసుకున్నాను. బహుశా పదాలు చెరిగిపోయిన

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖా:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

నేను చూసిన ఇస్లాం చిత్రము ఎన్నడు చెరిగిపోదరు. నా మదిలో శాశ్వతముగా ఉంటుంది."

మెసిడోనియా నుండి వచ్చిన టి.వి. జర్నలిస్టు అయిన మరో మహిళా అతిథురాలు ఇట్లనిరి: "ఇస్లాం గురించి ఈ జల్సా నాకు క్రొత్త కోణాలను పరిచయం చేసింది. ఒకప్పుడు ఇస్లాం అను పదమును వినుటనే నేను ఇష్టపడేదాన్ని కాదు. కాని నేడు నాకు ఇస్లాం గురించి ఒక క్రొత్త పరిచయం ఏర్పడింది. ఒక జర్నలిస్టుగా ఈ నూతన అనుభవము పొందినందుకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఈ ప్రభావంను నేను నా వెంట మెసిడోనియాకు తీసుకవెళ్ళు చున్నాను." వీరు వెళ్ళుచూ నాతో భేటి అయిరి. మరల ఇట్లనిరి: " ఖలీఫా గారితో భేటి కావడం కూడ నేను మరచిపోలేని ఒక అద్భుత అనుభవం. ఇస్లాంను గూర్చి తెలుసుకోదలచినచో పవిత్ర ఖుర్‌ఆన్ ద్వార ప్రత్యక్షముగా నేర్చుకోవచ్చును." వారి ఈ అభిప్రాయము సరైనదే. మరల ఇట్లనిరి: "స్వచ్ఛమైన ఇస్లాంను, తీవ్రవాద భావాలు గల వారి ఇస్లాంతో కలుపకూడదు. నేడు అనేకులు స్వచ్ఛమైన ఇస్లాంను తీవ్రవాద భావాలు గల వారి ఇస్లాంతో కలిపి చర్చించెదరు." మరల వారిట్లనిరి: " చివరిగా నేను మీకు తెలుపునది ఏమనగా, అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ గారి సమాధానాలన్నింటితో నేను సంతృప్తి పొందియుంటిని. వారు నాకు క్రొత్త దిశను నిర్దేశం చేశారు. ఒక నూతన ప్రపంచమును చూపిరి. నేనిప్పుడు ఇస్లాం నిజమైన చిత్రమును చూచితినని".

మరల మెసిడోనియా నుండి వచ్చిన టీ.వి చానెల్ జర్నలిస్ట్ సాలే రిస్టిక్సి గారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " ఇలాంటి ఇస్లాం ధార్మిక సమావేశాలలో నేను మొదటి సారిగా పాల్గొన్నాను. నాకు ఇదొక అద్భుత అనుభవం. నేను ఇస్లాంను గూర్చి ఈ జల్సా ద్వారా చాలా నేర్చుకున్నాను. ఇక్కడ సేవలందించే వారి ముఖములో అలసిన గుర్తులు ఎక్కడ కనిపంచలేదు. " సేవకులను చూసి వారు చాలా ఆశ్చర్యపోయిరి. వారికి సేవకుల ముఖములో ఎక్కడ అలసిన గుర్తులు కనిపించక పోవడం విశేషం. మరల ఇట్లనిరి: " ఇంత మంది ఒక చోట ఏకము కావడం ఎంతో అద్భుత విషయం, ప్రతి ఒక్కరు ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య లేదు. ఇలాంటి వారి మధ్యలో నేను ఉండడంను కూడ నిజంగా నా అదృష్టముగా భావిస్తున్నాను. వీరిలో కొందరు నాకు మిత్రులైనారు. మిత్రులు సంపద లాంటి వారు. ఈ జల్సా తరువాత నాకు నేను ఒక సంపన్నురాలుగా భావించుకొనుచున్నాను."

అదే విధముగా మెసిడోనియా నుండి వచ్చిన మరొక టీ.వి చానేల్ జర్నలిస్ట్ రోద్నే డేల్‌స్కా గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి: "ఒక జర్నలిస్ట్‌గా నాకు ఈ జల్సా వాతవరణం ఒక అద్భుత అనుభవమును ఇచ్చినది. జర్నలిస్ట్‌లకు అంతర్జాతియ్య స్థాయిలో ఒక విషయం తెలిసినచో అది ప్రత్యేకతను సంతరించు కొంటుంది. ఈ జల్సాలో పాల్గొని ప్రత్యక్షముగా వీక్షించడం వలన నేను అదృష్టవంతురాలిగా భావించు కొనుచున్నాను. అంతేగాకా ఈ జల్సాను గూర్చి పూర్తి వివరాలను సేకరించాను. జల్సా వాతవరణం నన్ను పూర్తిగా మంత్ర ముగ్దురాలిని చేసింది. ఈ జల్సా ద్వారా నేను ఇస్లాంను గూర్చిన ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. ఇస్లాంను స్వీకరించిన వారిలో కొందరిని నేను ఇంటర్వ్యూ చేశాను. నేను మెసిడోనియా తిరిగి వెళ్ళిన తరువాత ఈ రికార్డింగ్‌ను ఒక డాక్యుమెంటరిగా సిద్ధం చేసి మెసిడోనియా ప్రజలందరి వరకు ఈ సందేశాన్ని చేరవేస్తాను."

నెటోవియా నుండి జల్సాలో పాల్గొన్న ఒక అతిథి ఆగస్ట్ నాజ్ సులైజా గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "నేను నా గృహములో ఉన్న భావన నాలో కల్గింది. కొంత సమయానికై ప్రపంచములో గల మీ జమాఅత్ సభ్యులు ఇక్కడ ఏకమైనారు. నలువైపుల అంకిత భావం కనిపిస్తుంది. నా లాంటి అపరిచితుడికి నిజముగా ఇదొక ఆచర్యకరమైన విషయం. పూర్తిగా ఇదొక క్రొత్త ప్రపంచమును తలపిస్తుంది. సాంప్రదాయము, సభ్యత, సంస్కారము, ధార్మికత, అతిథి మర్యాదలు, ఆహార పానియాలు వంటి అనేక విషయాలను వివిధ కోణాలలో అర్థం చేసుకును అవకాశం లభించినందుకు నేను ఆనందిస్తున్నాను. అహ్మదీయులైనందున మీరు ప్రతి రోజు ఒక నూతన లక్ష్యము కోసం కష్టాలను ఎదుర్కొనడం, మరల ప్రయత్నించడం వంటివి నిజముగా హర్షించదగిన అంశాలు. మీ ఆలోచనలు నూటికి నూరు శాతం శ్రేష్టమైనవి, మీరు వేసే అడుగులు కూడ సరైనవి, వాటిలో ప్రపంచీకరణ కనిపిస్తుంది."


నెటోవియా నుండి జల్సాలో పాల్గొన్న మరొక అతిథి ఇట్లనిరి: " జమాఅత్‌ను ఇంత దగ్గరగా చూడడం నిజంగా నా అదృష్టముగా భావిస్తున్నాను. ఎందుకనగా ఇంతకు ముందు ఎన్నడు నేను ఇస్లాంను గూర్చి, ముసల్మానులను గూర్చి వినలేదు. ఈ జల్సా ద్వారా నాకు చాలా విషయాలు నేర్చుకునే అవకాశం లభించింది. ఇప్పుడు నేనొక ఆదర్శవంతమైన జీవితంను గడుపుటకు ప్రయత్నించెదను. ఈ ధార్మిక బోధనలు నన్ను ఒక ఉత్తమ మానవునిగా జీవించుటలో తోడ్పడునని నేను ఆశిస్తున్నాను. నన్ను ఎంతో భాగా చూసుకున్నారు. వారి ఆ ప్రవర్తన వలన ఈ జల్సా మొత్తములో కేవలం నేను ఒక్కడినే అతిథినని భావించుకోసాగితిని. ప్రతి ఒక్కరు నాకు సౌకర్యములు కల్పించుటకు సిద్ధముగా ఉండిరి. ఈ విషయంపై నేను వారిని ఎంతో అభినందిస్తున్నాను."

మన జల్సాలో పాల్గొన్నచో ఇతరులకు కూడ వారిలో ఒక మార్పు కనిపిస్తుంది. అలాంటప్పుడు మనము ఎవరి కోసమైతే ఈ జల్సాలను నిర్వహిస్తున్నామో వారు అధికముగా ప్రయత్నించి ఈ మార్పును తమలో కల్పించుకోవాలి.

నెటోవియా నుండి జల్సాలో పాల్గొన్న ఒక అతిథురాలు ఇంగ్రీదా గారు ఇట్లనిరి: " ఇలాంటి జల్సాలో పాల్గొనడం నాకు ఇదే మొదటి సారి, ఇంత భారి సంఖ్యలో జనం ఏకం కావడం కూడ నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇక్కడ వివిధ జాతులకు, కులాలకు చెందిన వారందరు ఏకమైనారు. అందరు ఒకరికొకరు సహకరించు కొనుచున్నారు. ఈ జల్సా నిర్వాహణ కూడ నన్ను ఆశ్చర్యచకితుడిని చేసింది. ఉపన్యాసములు విన్న తరువాత, ఖలీఫా గారిని కలుసుకున్నాక జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవాలనే కోరిక నాలో ఇంకా పెరిగింది. నేను మీ జమాఅత్ పుస్తకాలను తప్పకుండా చదువుతాను. ఎందుకనగా అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తెల్పిన విషయాలన్ని వివేకానికి అనుగుణముగా ఉన్నాయి. నా ఈ ప్రయత్నం నాకు సంతృప్తిని ఇచ్చింది. రాబోవు జల్సా కోసం నేను ఇప్పటి నుండే ఎదురు చుస్తున్నాను."

అదే విధముగా వారు జర్మనీ ప్రజలకు ఒక సలహా కూడ ఇచ్చిరి. ఆ సలహా ఏమిటనగా, విశ్రాంతి సమయంలో ప్రదర్శించబడిన ప్రదర్శన శాలలను మరింతగా తీర్చిదిద్దుటకు సందర్శకుల నుండి వారి అభిప్రాయాలను సేకరించి, ఆచరించినచో అధిక సంఖ్యలో సందర్శకులు ఆయా కార్యక్రమాలలో పాల్గొందురు.

అదే విధముగా కోసోవో దేశము నుండి కూడ 18 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. వారిలో ఒకరు అహ్మదియేతరులు కాగా, మిగితా 17 మంది అహ్మదీయులు. అస్టోనియా నుండి కూడ లౌరా గారు కూడ జల్సాలో పాల్గొని, వారి అభిప్రాయమును ఇట్లు తెల్పిరి: "జల్సా సాలాన ఏర్పాట్లను చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. అన్ని రకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ ఏర్పాట్లను చేసినట్లు నాకు తోచింది.



అన్ని రకాల సమస్యలకు పరిష్కారం, సౌకర్యములు అన్ని ముందుగానే అందుబాటులో ఏర్పాటు చేయడమైనది. ఒక అతిథురాలిగా నన్ను ఎంతగానో గౌరవంగా చూసుకొనిరి. నాకు అన్ని రకాల వసతులను కల్పించడమైనది. జల్సా సాలానా వాతవరణంను నేను ఎంతో ఉన్నతముగా పొందాను. జల్సాలో పాల్గొన్న వారు శాంతి ప్రియులు, స్నేహ స్వభావం గలవారు, సహకరించు వారు. ఎందరో మంచి వారితో నాకు స్నేహం కుదిరినది అనే విషయం నాకు ఆనందమును కల్గిస్తుంది. పైగా జమాఅత్‌ను గూర్చిన నా అనుభవాలను ఎంతో ధైర్యముగా అందరితో పాలు పంచుకున్నాను. నేను జల్సా సాలాన ఉపన్యాసములను, ప్రత్యేకించి ఖలీఫా గారి ప్రసంగములను ఆలకించి ఎంతో ఆనందమును పొందాను. అవన్నియు నేటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణముగానే ఉన్నాయి. వారి ప్రసంగాలలోని సందేశం ఎంతో స్పష్టముగా ఉన్నది. వాటిలో క్రొత్త క్రొత్త ఆలోచనలు, క్రొత్త క్రొత్త అవగాహనలు ఎన్నో ఉన్నాయి. వాటిని నేను నాతో తీసుకవెళ్ళేదను. ఇమాం జమాఅత్ గారి జల్సా ముగింపు ప్రసంగం నన్ను ఎంతగానో ఆలోచింపజేసింది. నన్ను చాలా ప్రభావితున్ని చేసింది. ఇది మనస్సును తట్టిన ఘటన."

అల్బానీయ నుండి 48 మందితో కూడిన ఒక బృంధం కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చింది. వారిలో 19 మంది అహ్మదీయులు కాగా, 29 మంది అహ్మదీయేతరులు,, వారు 43 గంటలు ప్రయాణం చేసి జల్సాలో చేరుకొనిరి. వారిలో అక్కడి ప్రభుత్వ ప్రతినిధులుగా కూడ ఇద్దరు వ్యక్తులు పాల్గొనగా, మరొకరు స్టేట్ కమిటి ఆన్ కల్ట్స్ కూడ ఉండిరి.

అదే విధముగా హంగ్రీ నుండి 20 మందితో కూడిన ఒక బృంధం జల్సాలో పాల్గొన్నది. వారిలో 11 మంది అహ్మదీయులు కాగా 9 మంది వివిధ మతాలకు చెందిన వారు. ఆర్మినియా ప్రాంతానికి చెందిన ఆగ్యా అగాస్ అనే మహిళ అతిథురాలు కూడ ఈ బృంధ సభ్యులుగానే జల్సాలో పాల్గొనిరి. వీరి భర్త గుయార్ గారు హంగ్రీలో ఒక ప్రముఖ సమాజ సేవకులు మరియు హంగ్రీలోని అల్ప సంఖ్యాక వర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. హంగ్రీకి చెందిన ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: జల్సా ముగింపు సమావేశ సమయంలో ఆ మహిళ అతిథురాలు స్వయముగా ఇట్లనిరి. ఇన్ని వేల ముస్లిం పురుషుల మధ్య ఎలాంటి భయాందోళనలు లేకుండా తిరుగుచున్నాను, ఇక్కడ ఉన్న ప్రతి వ్యక్తి ధార్మిక, కట్టు దిట్టతతో, మృదు స్వభావంతో, మహిళలను గౌరవించే వారు. వలస వాదులు ప్రత్యేకించి ముస్లింలు ఇతర ధార్మికుల పట్ల, మహిళల పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తుంటారు అని మీడియా ప్రత్యేకించి వీరిని గూర్చి తప్పుడు ప్రచారం చేస్తుంది. అలంటి వారు ఇక్కడికి వచ్చి చూసినచో ముస్లిం సమాజికులు ఎంతటి క్రమశిక్షణ గలవారో వారికి తెలుస్తుంది." మరల ఇట్లనిరి: " ఒక బాలుడు నా వద్దకు వచ్చి మీరు ఎవరు? ఎక్కడి నుండి వచ్చారు ? అని ఏమి ప్రశ్నించకుండానే మంచి నీళ్ల గ్లాసును నాకు అందించడం జరిగింది. నేను మంచినీళ్ళు త్రాగిన తరువాత మరొక బాలుడు వెనుక నుండి వచ్చి ఆ ఖాళి గ్లాసును తీసుకొని వెళ్ళెను. ఇక్కడ పిల్లలు పెద్దలు అందరు నిలువెత్తు ప్రేమకు నిదర్శనం. "

ఆ తరువాత జల్సాలో పాల్గొన్న వారి సంఖ్యను తెలుపగా ఆ సంఖ్యను విని మరల ఇట్లనిరి: "క్రైస్తవులకు ఇంతకు 10 రెట్లు అధిక సంఖ్యలో ఇక్కడి జల్సాలో పాల్గొని ఉండవలసింది. ఫలితముగా ధార్మిక సమాజంలో పరస్పరం ఏ విధముగా గౌరవించుకోవాలో తెలిసి వచ్చెది."

హంగ్రీ నుండి మరొక అతిథి గబూర్ తామస్ గారు కూడ జల్సాలో పాల్గొనిరి. వారిట్లనిరి: "ధార్మిక వాతవరణం, శాంతి, మానవత్వం, సోదరభావంనకు ఉదాహరణ ఇక్కడ మనకు కనిపించును. వాటిని నుండి ప్రయోజనం పొందు అవకాశం కూడ లభించును. ఇవి ప్రపంచములో మరెక్కడ లభించవు. నేను ఫాద్రిగా అమెరికాలో కూడ చాలా కాలం పని చేశాను. ఎన్నో ప్రపంచ యాత్రలు చేశాను. అయినా కూడ ఇలాంటి వాతవరణంను నేను ఎక్కడ చూడలేదు. అహ్మదీయులు చాలా అదృష్టవంతులు, ఎందుకనగా వారికి ఒక నాయకుడు ఉన్నాడు, వారు అహ్మదీయులను అమితంగా ప్రేమించును. అనుక్షణం వారికి మార్గదర్శం చేస్తుంటారు. ఈ జల్సాలో పాల్గొన్న తరువాత నేను నా విశ్వాసమును కూడ పటిష్టమైనట్లు భావించుకొనుచున్నాను. మీ జమాఅత్ ప్రతి రోజు వృద్ధి చెందుతుంది. క్రైస్తవులమైన మేము ప్రతి రోజు క్షీణిస్తున్నాము. మా చర్చ్‌లు ఖాళి అవుతున్నాయి. ఇందుకు కారణంను నేను ఇమాం జమాఅత్ అహ్మదియ్యను అడిగి తెలుసుకోగా వారు కూడ ప్రాపంచికత్వంలో రోజు రోజుకు పెరిగిపోతుందని, ఆధ్యాత్మికత తగ్గిపోతుందని సమాధానం ఇచ్చిరి. అందుకే ఈ విధముగా జరుగుతుంది. మనకంటూ ఒక ఆరాధ్య దైవం ఉన్నాడని ప్రపంచానికి తెలియజేయవలసిన బాధ్యత మనపై గలదు. అతనిని విశ్వసించినప్పుడే ప్రపంచం శాంతిమయ మవుతుంది. " నేను తెల్పిన ఈ విషయాన్ని వారు గుర్తుచేసిరి.

సిరియా మిత్రులైన అక్రమొద్దీన్ మాఫి గారు కూడ జల్సాలో పాల్గొనిరి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " ఒక నెల క్రితమే నాకు జమాఅత్ గురించి తెలిసింది. నేను అహ్మదీయుల ఒక సమావేశంలో పాల్గొన్నాను. అక్కడే నేను మొదటిసారిగా జమాఅత్ అహ్మదియ్యను గూర్చి విన్నాను. ఆ తరువాతనే నేను నా కుటుంబ సమేతముగా ఈ జల్సాలో పాల్గొనుటకు వచ్చాను. ప్రజలు చాలా మంచి వారు, ఆతిథ్య ప్రియులు. జమాఅత్ సిద్ధాంతాలను గూర్చి ఎంతో ప్రేమగా అవగాహన కల్పించేవారు. జల్సాలో ఒక విషయాన్ని నేను అద్భుతముగా భావిస్తున్నాను. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఏకమైనప్పటికి ఈ మూడు రోజులలో ఎవరు ఎప్పుడు ఏ విషయంలోను తగువులాడు కోలేదు. హజ్ యాత్రలో కూడ అప్పుడప్పుడు అల్లరులు ఏర్పడుతాయి. కాని ఇక్కడ ఏ ఒక్కరిని ఇతరులతో గట్టిగా మాట్లాడంను చూడలేదు. మరో అద్భుత విషయం ఏమనగా అహ్మదీయులను మహిళలను సోదరిమణి అనే భావంతో మరియు గౌరవంగా చూస్తుంటారు. ఎవరు కూడ నన్ను చెడు చూపుతో చూడలేదని చివరికి నా భార్య కూడ నాతో చెప్పింది. "

మరల ఉసామా అబూ ముహమ్మద్ హల్బి గారు ఇట్లు తెల్పిరి: "ఇంత భారి స్థాయిలో జల్సాను ఏర్పాటు చేసినప్పటికి కట్టుదిట్టత మాత్రం చాలా పటిష్టముగా ఏర్పాటు చేయడమైనది. శాంతియుతమైన వాతవరణం కోసం ఎన్నో రకాల జాగ్రత చర్యలను చెపట్టడం జరిగింది. ఇంత మంది పాల్గొనప్పటికి సేవకులు మాత్రం నిర్భయముగా సేవలందించ సాగిరి. మన అహ్మదీ సోదరులు అతిథులకు బస చేయుటకు మరియు భోజనం ఆరాగించుటకు కావాలసిన సౌకర్యాలన్నింటిని చేశారు. వీరి మాటలలో, ఆచరణలో సత్యత గలదు. ఈ సత్యత ఇతర ఇస్లామియ వర్గీయులలో కనిపించదు. నేను అహ్మదీయుడిని కానప్పటికి మీ సేవలను పొగడకుండా ఉండలేక పోవుచున్నాను."

మరొక సిరియా మిత్రులు మహమూద్ గారు, ప్రస్థుతం వారు పోలాండ్‌లో ఉంటున్నారు. వారు ఇట్లనిరి: " ఇమాం జమాఅత్ అమ్మదియ్య ప్రసంగంను ఆలకించిన తరువాత నా ఆనందానికి హద్దులు లేకుండ పోయెను. కేవలం ఒకే ఒక్క ప్రసంగంలో వారు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికి పరిష్కారం చూపిరి. వివిధ దేశాల మధ్య శాంతియుత వాతవరణం ఏ విధముగా నెలకొల్ప వచ్చును అనే విషయాన్ని వారు ఇస్లామియా బోధనల అనుసారం తెల్పిరి. అందువలన నేను ఒక ముస్లింగా గర్వపడుతున్నాను."

మరొక అతిథి గ్రోంగర్‌గారు ఈ విధముగా తమ అభిప్రాయమును తెల్పిరి: " ఇమాం జమాఅత్ అహ్మదియ్య గారు ఒకరు మరొకరిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నిస్తు, పరస్పరం అభిప్రాయాలను పంచుకోవాలని సూచించిరి. నేడు ప్రపంచానికి ఇది ఎంతో అవసరం. వారి మాటలు నన్ను నేటి ప్రపంచ పరిస్థితులను గూర్చి ఆలోచించునట్లుగా చేసినవి. పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా ఇస్లాం ధర్మము ఏ విధముగాను

## ఉపశాఖల వార్షిక సమావేశాల తేదీల ఆమోదము

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ భారత ఉపశాఖల 2017 వార్షిక సమావేశాలకు ఈ క్రింది తేదీలను తమ కరుణతో ఆమోదించినారు.

1. మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య లజ్న ఇమాఇల్లాహ్, నాసిరాతుల్ అహ్మదియ్య భారత్ సమావేశములు 13,14,15 అక్టోబర్ తేదీలలో (శుక్రవారము, శనివారము, ఆదివారము) జరుగును.

శాంతి నిలయమైన ఖాదియాన్ ఆధ్యాత్మిక వాతావరణములో జరిగే ఈ సమావేశములలో పాల్గొనుటకు అన్ని ఉపశాఖల స్త్రీ, పురుషులు ఇప్పటి నుండే సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.

తీవ్రవాధ సంస్థ కాదని వారు నిరూపించిరి. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శత్రువులను కూడ క్షమించి వేసేవారని నిరూపించిరి. ఖలీఫా గారి ప్రసంగమును మొదటిసారిగా ఆలకించిన తరువాతనే ఇస్లాం ధర్మ వాస్తవికత నాకు అర్థమైనది. ఇస్లాం కేవలం ప్రేమానురాగాల ధర్మం. మీడియా ప్రసారం చేసినట్లుగా ఇస్లాం లేదని ఖచ్చితముగా చెప్పవచ్చును.”

జర్మనీలో గత 2,3 సంవత్సరముల నుండి బైఅత్ కార్యక్రమమును కూడ నిర్వహించడం జరుగుచున్నది. ఈ సంవత్సరం సభ సందర్భమున 11 దేశముల నుండి వచ్చిన 33 మంది బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరిలో అల్బానియా, గేంబియా, ఘానా, జర్మనీ, ఇరాక్, యమన్, మరాకిష్, ఫలస్తీన్, సీరియా, తుర్కీ, నెథూవీనియా నుండి వచ్చిన వ్యక్తులుండిరి.

అస్టోనియా నుండి అమీస్ అబ్దుల్ జలీల్ గారు పాల్గొనిరి. వారు కూడ బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిరి. వారు ఇట్లనిరి: “ నేను ఫలస్తీన్‌కు చెందిన యువతిని, నా వివాహం అస్టోనియాకు చెందిన ఒక యువకునితో జరిగింది. నేను రెండవ సారి ఈ జల్సాలో పాల్గొనుచున్నాను. నేను మొదటి సారి జల్సాలో పాల్గొన్న తరువాత జమాఅత్‌ను గూర్చిన ఎన్నో ప్రశ్నలతో నేను తిరిగి వెళ్లితిని. కాని ఈ సంవత్సరము నేను జల్సాలో ఓ అల్లాహ్! నాకు సన్మార్గమును చూపుము, జమాఅత్ అహ్మదియ్య నాకు సన్మార్గంను చూపునది అయినచో, సన్మార్గములో జీవితంను కొనసాగించుటకు అనుకూలమైనచో ఓ అల్లాహ్ నీవే నాకు మార్గదర్శనం చేయుము, అని చాలా దుఆలు చేశాను. ఫలితముగా అల్లాహ్ తాలా నాకు మనశ్శాంతిని చేకూర్చెను. అందుకే నేను జమాఅత్‌ను స్వీకరించాను. నాకు నేను ఎంతో అదృష్టవంతురాలిగా భావించుకొనుచున్నాను. నేను జల్సాలోపాల్గొనుటకు, మరియు అహ్మదీయ్యత్‌ను స్వీకరించుటకు వీరందరు నా కోసం దుఆ చేశారు. గత సంవత్సరం జల్సా ఉపన్యాసములన్నింటిని వినే అవకాశము నాకు లభించలేదు. కాని ఈ సంవత్సరం ఎంతో శ్రద్ధతో నేను ఉపన్యాసములన్నింటిని విన్నాను. అందువలనే జమాఅత్ అమ్మదియ్య సత్యమైనది అనే ఒక గట్టి నమ్మకాన్ని అల్లాహ్ తాలా నా హృదయంలో కల్పించినాడు. అందువలనే నేను బైఅత్ చేశాను. నేను ఇక్కడి మహిళలో కూడ సోదరభావంను అధికముగా పొందాను. వివిధ దేశాల నుండి వచ్చిన మహిళలతో నేను స్నేహాన్ని ఏర్పర్చుకున్నాను. బహుశా వారిలో అధికులను నేను ఇకపై కలుసుకోలేను కావచ్చును, కాని వారందరి కోసం నేను దుఆలు చేస్తునే ఉంటాను. నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించి ఈ జమాఅత్‌తో అనుసంధానం కావడం కూడ దేవుని ఇష్టానుసారమే జరిగిందని నేను పూర్తి నమ్మకాన్ని కల్గి ఉన్నాను. ”

సభ గురించి కొన్ని అభిప్రాయములను నేను తెలిపినాను. అల్లాహ్ తఆలా కృపానుసారము జల్సా (సభ) అనేకుల మనసులకు స్పష్టత కలిగించును, చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయును. ఇస్లాం నిజమైన చిత్రమును ప్రజలకు చూపించును. ఈ శుభములను అల్లాహ్ తఆలా ఎల్లకాలం కొనసాగించుగాక!

మీడియా కవరేజ్ ప్రకారము మొదటి రోజు జుమా తరువాత నాతో ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొనిరి. అంతర్జాతీయ మీడియాలో ఇటలీ, మెసిడోనియా, ఆస్ట్రేలియా, బ్రాజీల్, బెల్జియమ్ టి.వి., పత్రికల ప్రతినిధులు ఉండగా. జాతీయ స్థాయికి చెందిన జర్మనీలోని 4 టి.వి. స్టేషన్, ముగ్గురు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొనిరి. ప్రాంతీయ స్థాయిలో ఎన్.టి.వి. ఒక రేడియో, నలుగురు ప్రింట్ మీడియా ప్రతినిధులు కూడ పాల్గొనిరి. మొత్తానికి జర్మనీ వార్షిక సభ మూడు రోజులను మీడియా వారు కవరేజ్ చేసిరి. నివేదిక అనుసారము 5 టి.వి. చానల్స్, 3 రేడియో చానల్స్, 61 పత్రికలతో పాటు ఇతర ప్రింట్ మీడియా ద్వారా 5 కోట్ల 92 లక్షల మందికి పైగా సందేశమందెను. ఇదే కాక అంతర్జాతీయ మీడియాలో వచ్చే వారం వరకు కవరేజ్ లభించే అవకాశమున్నది. ఇంకా అల్ ఇస్లాం వెబ్ సైట్ ద్వారా కూడ సభ కార్యక్రమాలు జర్మనీ స్టూడియో ద్వారా అప్‌లోడ్ చేయబడెను. సోషల్ మీడియా ద్వారా కూడ సభ కవరేజ్ అయ్యెను. ఫేస్ బుక్ ద్వారా 32 పోస్టులు ముద్రించబడెను. వాటిని 4 లక్షల 20 వేల మంది తిలకించిరి. 36 వేల మంది పోస్ట్‌ను ఇష్టపడ్డారు. దీని గురించి తమ అభిప్రాయములను తెలిపారు. ఇదే విధముగా ట్విటర్ ద్వారా కూడ సభను 5 లక్షల 36 వేల మంది సభ ట్వీట్‌లను తిలకించిరి. 5వేల 8 వందల మంది రిట్వీట్ కూడ చేశారు.

ఇవి జల్సాను గూర్చిన ప్రజల అభిప్రాయాలు, కొన్ని లోపాలు కూడ ఉంటాయి, వాటిని కూడ నేను మీ ముందు సంక్షిప్తముగా ప్రస్తావించెదను. నేను ముందుగా తెల్పినట్లుగా ప్రజలు బయట తిరుగుతు కనిపించారు. అందువలన క్రమశిక్షణ శాఖకు ఇకపై చాలా జాగ్రతలు తీసుకోవలెను. ప్రజలు జల్సా సమయంలో బయట తిరుగకుండా తగిన చర్యలు చెపట్టవలెను. మొదటి రోజు ప్రత్యేకించి జుమా సమయంలో సౌండ్ సిస్టం సరిగా లేకుండెను. మరి కొన్ని సాంకేతిక పరమైన సమస్యలు కూడ ఎదురైనాయి.నా తరువాత కొంత వరకు సరి చేయడం జరిగింది. ఈ విషయాలపై కూడ జర్మని జమాఅత్ ప్రత్యేక దృష్టిని సారించాలి. అనువాద కేంద్రాలలో అల్లరి వినిపించినట్టుగా, అనువాదము సరిగా వినిపించలేదని కూడ పిర్యాధులు అందినవి. అనువాదము వినుటకు సరైన కర్ణ శబ్ద కోశాలను ఉపయోగించాలి.

ఈ సంవత్సరము అతిథులు అధికముగానే వచ్చారు. వారి అంచాను మించి వచ్చారు. అందువలనే సుమారు 400 మందికి సరైన దుప్పట్ల ఏర్పాటు చేయలేక పోయారు, ఇదేమి పెద్ద విషయము కాదు. అయినా కూడ జర్మని జమాఅత్ రాబోవు సంవత్సరము ఈ విషయంలో తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. జల్సా ప్రాంగణములోని భద్రత విషయంలో కూడ కొందరు పిర్యాధు చేశారు. చాలా లోపాలు గలవు, ఈ విషయంలో కూడ తగిన చర్యలు తీసుకోవలెను. ఇందుకు గల ఒక కారణం బహుశా ప్రాంగణంలో చల్లదనాన్ని ఇచ్చు పరికారాలు సరిగా సనిచేయక పోవడమే కావచ్చును. అందువలనే బహుశా ప్రాంగణ మంతయు వేడిగా మారింది. అయినా కూడ యు.కేలో ప్రజలు వేడి ఉన్నా కూడ ప్రాంగణంలోనే కూర్చునేవారు. కావున ఇది కారణము కాకూడదు. నిర్వాహాన అధికారులకు, క్రమశిక్షణ కార్యకర్తలకు ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. సంవత్సరమంతయు ఈ విషయాల వైపు అహ్మదీయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వవలెను.

మొత్తానికి కనిపించిన లోపాలను నేను కూడ వారికి వ్రాసి పంపాను. ఈ విషయాలపై వారు శ్రద్ధను కనబర్చుతూ రాబోవు జల్సాలో ఉన్నత ప్రామాణికాలతో ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నించెదరు. అదే విధముగా భోజన విషయంలో కూడ పిర్యాధులు అందినవి, మొదటి రోజు అతిథుల సంఖ్యకు అనుగుణముగా భోజనము సిద్ధము చేయలేక పోయినచో మరుసటి రోజైన సిద్ధము చేయవలసింది. కాని అదే విధముగా కూరలు అయిపోగానే వెంటనే పప్పు వండి వడ్డించడం జరిగింది. అనేకులకు పప్పు కూరయే వడ్డించడం జరిగింది. ఈ విషయాల వైపు కూడ శ్రద్ధను చూపుతూ ఒక ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి.

అల్లాహ్ తాలా మనందరికి సేవ చేయు భాగ్యమును కల్పించుగాకా! రాబోవు సంవత్సరము ఉన్నత ప్రామాణికమును అనుసరించి జల్సాను నిర్వహించు భాగ్యమును కల్పించుగాకా!

ఈ పర్యటనలో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక మస్జిద్‌ను ప్రారంభించు అనుగ్రహము లభించెను. దీని మంచి ప్రభావము కూడ అతిథులపై పడెను. ఇస్లాం జర్మనీలో వ్యాపింపచవలెనని వారు స్పష్టముగా అభిప్రాయపడిరి. ఈ వేడుక కవరేజ్ కూడ చాలా మంచిగా అయినది. రెండు టి.వి. చానళ్లు, రెండు పత్రికల ప్రతినిధులు వచ్చియుండిరి. తద్వారా పదహారున్నల లక్షల మంది వరకు ఇస్లాం సందేశమందెను. భవిష్యత్తులో ఇంతకు మించి ఇస్లాం సందేశము అందించే అనుగ్రహము అల్లాహ్ తఆలా జర్మనీ ప్రజలకు కలిగించుగాకా! ఇప్పుడు ఏర్పడిన పరిచయమును వారింకా వ్యాపింపజేయవలెను.

☆☆☆

## 123వ జల్సా సాలానా ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

( 12 వ పేజి తరువాత చదువుము)

పోషించును. అతని ఉనికిని నిరాకరించే వాడికి కూడ అతడు శుభములు అందించును. తనను నమ్మే వారితో నమ్మని వారితో దేవుడు ఒకేలా వ్యవహరించినట్లే మనము కూడ అమలు వ్యవహిరంచవలెను. ఏ మతమునకు సంబంధించినను ప్రతి మానవున్ని మానవునిగా, దైవ సృష్టిగా భావించుచు అతనితో ఆప్యాయత, సానుభూతితో వ్యవహరించవలెను. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

الخلق عيال الله فاحب الخلق الى الله من احسن الى عياله

(బేహఖీ ఫీ షుబిల్ ఈమాన్)

అనగా ప్రాణులందరు దేవుని కుటుంబమే. అతని ప్రాణులలోని ఎవడు అతని కుటుంబముతో మంచిగా వ్యవహరించునో అతడే అతిప్రియుడు. అందుకే అహ్మదియ్య సంఘపు నినాదమిట్లు గలదు.

## "LOVE FOR ALL HATRED FOR NONE"

అనగా "ప్రేమించు అందరిని, ద్వేషించకు ఎవ్వరిని"

అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తమ పుస్తకము 'సిరాజె మునీర్'లోని 28వ పుటలో ఇట్లనిరి.

> "మానవులందరికి సహాయము చేయుమనునది మా సిద్ధాంతము. ఒక పొరుగువాడైన హిందువు గృహమును ఆహుతగుచు చూచి అగ్నిని చల్లార్చుటలో అతనికి సహాయము చేయుటకు లేవని వ్యక్తి నా వాడు కాడని నేను నిజముగాచెప్పుచున్నాను. ఒక క్రైస్తవున్ని మరొకడు హతమార్చుచుండగా నా అనుచరులలో ఎవడైనా చూసి అతన్ని విడిపించుటకు సహకరించనిచో అతను నావాడు కాడని నేను చెప్పునదే సబబే. ...... నాకు ఏ జాతితో శత్రుత్వము లేదని నేను నిజముగా చెప్పుచున్నాను. కాని సాధ్యమైనంత వరకు వారి విశ్వాసముల సవరణను ఆశింతును. ఎవడైనా దూషించినచో మేము ఏదేని న్యాయస్థానములో కాక దైవాస్థానములో ఫిర్యాదు చేయుదుము. వాస్తవానికి మానవ జాతి సహాయము మా హక్కు".

గౌ॥ పాఠకులారా! మనము పరస్పరము ఒకరు మరొకరి మత స్థాపకులు, గురువులను, గౌరవించనంత వరకు అసూయ దూరమై, ఈ సానుభూతి ఉత్తేజము, భావము ఏర్పడదు. దేవుడు తమ తమ కాలములో ప్రపంచ మార్గదర్శనము, సంస్కరణ నిమిత్తం పంపిన ప్రవక్తలందరు నిజమైన దైవ సంస్కర్తలు, మత గురువులని మన విశ్వాసము కానంత వరకు హృదయములలో స్వచ్ఛత, ప్రేమ, అనురాగము ఏర్పడదు. ఒకరి మత స్థాపికున్ని, గురువును మరొకడు అసత్యుడు, మోసగాడని నమ్మినప్పుడు ఆ మతస్తులను ఎలా సచ్ఛీలురని నమ్మును. ఇక్కడి నుండే ద్వేషము, ఈర్ష్య, కోపపు విత్తనము పెరుగుచు అసూయ, శత్రుత్వపు పెద్ద వృక్షమగును. దానిని బాహ్యముగా కోసివేసినను దాని వేర్లు పాతాలము వరకుండును. ఈ అసూయను వేర్లతో సహా పెకిలి వేయుటకు ప్రతి జాతి గురువులను గౌరవించవలెనను గొప్ప నియమమును ఇస్లాం సూచించెను. ఎందుకనగా وَلِكُلِّ قَوْمٍ هَادٍ (అర్రాద్:8) అనగా ప్రతి జాతి వైపు దైవదూత, మార్గదర్శకుడు వచ్చెను. మరల ఇట్లనెను. وَإِن مِّنْ أُمَّةٍ إِلَّا خَلَا فِيهَا نَذِيرٌ (అల్‌ఫాతిర్:25) అనగా ప్రపంచములోని ప్రతి జాతిలో దేవుని ఋషులు, అవతారులు, సందేశహరులు వచ్చియున్నారు. ఈ స్వర్ణమయ సిద్ధాంత ఫలితమేమనగా ఇస్లాం నిజమైన అనుచరుడు ప్రపంచములోని ప్రతి జాతి గురువును, అవతారున్ని గౌరవించుట తన విశ్వాసములోని ఒక భాగముగా భావించును. ఇందుకే అహ్మదీ ముస్లిములమైన మనము హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అయినను మహాత్మ బుద్ధుడైనను, శ్రీ రామచంద్రుడైనను, శ్రీ కృష్ణుడైనను లేదా హజ్రత్ బాబా గురు నానక్ రహ్మహుల్లాహ్ అయినను అందరిని దైవ పురుషులని సహృదయముతో విశ్వసింతుము. ఒకరిని సంతోషపెట్టుటకు లేదా సన్నిహితము కొరకు కాదు. ఈ నియమమును మేము విశ్వాసలములో భాగముగా భావింతుము. నేటి కాలములో జాతులన్ని ఈ స్వర్ణమయ నియమమును ఆచరించినచో పీడనము, అశాంతి వాతావరణములో తక్షణమే మానవ జాతికి శాంతి, మోక్ష మార్గ దినము గా నిశ్చయముగా గొప్ప విప్లవము ఏర్పడును.

ధార్మికముగా శాంతికి సంబంధించిన మరో ముఖ్య విషయము ఇస్లాం ఇట్లు తెలుపును. ధార్మికులలో గల సంయుక్త విషయములను పరస్పర సంతోష సంబంధములను ఏర్పరచుకొనుటకు పునాదిగా చేసుకొనవలెను. ఇట్లనెను.

يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا

(ఆలె ఇమ్రాన్:65) అనగా "నీవిట్లనుము. ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మీకును మాకును సమానముగా వర్తింపు కట్టుబాటు చేసి కొందుము రమ్ము. మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము."

సంపూర్ణ దైవ ఏకత్వమే శాంతికి పునాది. సోదరభావము, సమానతలు దైవ ఏకత్వముతో ఏర్పడును. ఒక్క తండ్రి కుమారులలో విభేదమున్నను సత్య వంశమను విషయములో జగడమాడరు. ఈ నియమము ప్రకారమే ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ ప్రాంత క్రైస్తవులను అతిథులుగా తమ పవిత్ర మస్జిద్, మస్జిద్ నబ్వీలో బస చేయించిరి. ప్రార్థన సమయము సమీపించినపుడు ఈ మస్జిద్ ఏకదైవారాధన కొరకు నిర్మించబడినది, కనుక మీ పద్ధతి ప్రకారము మీరు ప్రార్థన చేసుకోవచ్చునని వారు అనుమతించిరి. ఈ నియమము ప్రకారమే ప్రపంచములో మేమెక్కడ మస్జిద్ నిర్మించినా మస్జిద్ దైవ గృహము, ఏక దైవారాధన చేయు ప్రతి ఒక్కరి కొరకు దీని తలుపులు తెరిచియున్నవని మేము ప్రకటింతుము. ఈ అభిప్రాయము మేరకే ఇతర ధర్మములలో శాంతి సాప్థపనకు బోధనలు గలవు. ఆయా విషయములలో ఎప్పుడు పిలిచినా అహ్మదియ్య సంఘము వారితో సహకరించుటకు సిద్ధముగా నున్నది.

మన ప్రస్తుత ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా శాంతి స్థాపన గురించి పోప్ బేనీ డిక్ట్‌కు వ్రాసిన ఉత్తరములో ఇదే విషయమును తెలిపిరి. "అహ్మదియ్య ముస్లిం సంఘము కేవలం నిజమైన ఇస్లాం బోధనను ఆచరించును. దైవ సంతృప్తి కొరకు మాత్రమే పని చేయును. ఏదేని చర్చి లేదా ప్రార్థనా మందిరమును రక్షించవలసి వచ్చినచో వారు మమ్ములను తమ వెంట పొందెదరు".

(బదర్ ఖిలాఫత్ అమన్ సంచిక పుట 46)

గౌ॥ శ్రోతలారా! యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ప్రత్యేక ప్రసంగములో ఇట్లనిరి. "మరో ముఖ్యమైన నియమమును ఇస్లాం బోధించును. ఎవడు కూడ ఏ రీతిలోనైనను గర్వము, అహంభావ భావములను వ్యక్తము కానివ్వకూడదు". సర్వ జాతులు, వంశములు సమానమే, ఎటువంటి తేడాలు లేకుండా అసూయను వీడి సమాన హక్కులు స్థాపించవలెను. ఇంకా స్పష్టముగా ఈ ప్రకటన చేసెను.

يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا

(అల్‌హుజురాత్:14) అనగా మానవులలో కనిపించుచున్న వివిధ జాతులు, వంశములు మీలో పరస్పరము గుర్తు పట్టుటకే విభజించనైనది. నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరుడే అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. ఇస్లాం స్థాపకులు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"ఓ ప్రజలారా! మీ పోషకుడు ఒక్కడే, మీ తండ్రి కూడ ఒక్కడే

యుండెనని గుర్తుంచుకొనుము. అరబ్బులకు అరబ్బేతరులపై, అరబ్బేతరులకు అరబ్బులపై ఎలాంటి ప్రాధాన్యత లేదని మరల గుర్తుంచుకొనుము. తెల్లవారికి నల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అటులనే నల్లవారికి తెల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. కాని ప్రతి ఒక్కరు తన స్వంత విశిష్టత కలిగి ఇతరులకంటే ముందుకు వెల్లవచ్చును". (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్)

వివిధ వర్గములు, జాతుల మధ్య సంధికి, శాంతి స్థాపనకు ఇది ప్రధాన, స్వర్ణమయ నియమము. దీనికి విరుద్ధముగా నేడు శక్తివంతమైన, బలహీన జాతులు పర్సపరము విడిపోయి యున్నవి. ఉదా॥ ఐక్య రాజ్య సమితిలో కొన్ని దేశముల మధ్య విభేదము సృష్టించనైనది. సెక్యూరిటి కౌన్సిల్‌లో కొన్ని దేశములు శాశ్వత సభ్యత్వము కలిగి యుండగా కొన్ని తాత్కాలిక సభ్యత్వము కలిగి యున్నవి. ఈ విభజన అంతర్గతంగా వ్యాకులత, ఆలోచనా కలతకు కారణమైనది. ఈ విభజనను కొన్ని దేశములు నిరసించుచున్నట్లు మనము తరచు వింటూనే వుంటాము.

యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఈ విషయమును స్పష్టము చేసిరి. ఆధునిక యుగంలో మనమందరము ఒకరు మరొకరిపై ఆధారపడియున్నాము. తుదకు నేడి ప్రపంచశక్తిగా ఎదిగిన యూరప్, అమెరికా కూడ ఏ రకంగాను ఇతరులతో విడిపోయి జీవించలేవు. ఆఫ్రికా దేశములు కూడ ఏ విధంగాను ఇతరులతో విడిపోయి మనుగడ సాగించలేవు. ప్రగతి సాధించలేవు. ఇదే పరిస్థితి ఆసియా లేదా ప్రపంచములోని ప్రతి ప్రాంతమునకు చెందిన దేశములది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆఫ్రికా, యూరప్, ఆసియా లేదా ఇతర ప్రాంతమునకు చెందిన వారైనను అల్లాహ్ వారందరికి గొప్ప మేధా శక్తులు ప్రసాదించెను. మానవ జాతి సంక్షేమము కొరకు మానవులందరు తమ దైవ ప్రసాదిత శక్తులను ఉపయోగించినచో ప్రపంచము శాంతియుత స్వర్గమగును. కాని అభివృద్ధి చెందిన దేశములు తక్కువ అభివృద్ధి చెందుచున్న దేశములు లేదా వెనుకబడిన దేశములను అణగదొక్కినచో, ఆయా దేశముల మేధాశక్తులకు అభివృద్ధి చెందు అవకాశములు అందించనిచో నిస్సందేహముగా వ్యాకులత ఏర్పడును. ఈ వ్యాకులత ప్రపంచ శాంతి, రక్షణపై విజయం సాధించును.

గౌ॥ పాఠకులారా! ప్రపంచ శాంతికి మూలమైన న్యాయము, సమానతను నియమములకతీతంగా ఇస్లాం మనకు బోధించును. ఎందుకనగా ద్వేషము, శత్రుత్వములో హద్దులు దాటిన వారితో కూడ న్యాయము, నిజాయితి తో వ్యవహరించుట అనివార్యము. ఇట్లనెను.

وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَىٰٓ أَلَّا تَعْدِلُوا۟ اعْدِلُوا۟ هُوَ أَقْرَبُ لِلتَّقْوَىٰ

(అల్ మాయిదహ్:9) అనగా ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము.

కనుక న్యాయమును స్థాపించుటకు ఇస్లాం మనకు నిర్ణయాత్మక మార్గదర్శనము చేసెను. ఎవడైనా మిమ్ములను సత్కార్యము వైపు పిలిచినచో మీరు స్వీకరిచుమని మనకు బోధించెను. ఎవడైనా మిమ్ములను దుష్ట, అసమంజస కార్యము వైపు పిలిచినచో స్వీకరించకుము. ఇస్లాం న్యాయమునకు ఏ ప్రమాణము గలదను ప్రశ్న ఇచట ఉత్పన్నమగును. ఈ విషయము గురించి అల్లాహ్ ఇట్లు నుడివెను.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوا۟ قَوَّٰمِينَ بِٱلْقِسْطِ شُهَدَآءَ لِلَّهِ وَلَوْ عَلَىٰٓ أَنفُسِكُمْ أَوِ ٱلْوَٰلِدَيْنِ وَٱلْأَقْرَبِينَ إِن يَكُنْ غَنِيًّا أَوْ فَقِيرًا فَٱللَّهُ أَوْلَىٰ بِهِمَا

(అన్నిసా: 136) అనగా ఓ విశ్వాసులారా! మీకు మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటించుము. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుము. ఎవ్వరినుద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారైనను, లేనివారైనను. వారిరువురి హితోషి అల్లాహ్. (రాబోవు సంచికలో)

**తహరీక్-ఏ-జదీద్ చివరి రెండు మాసాలు, వంద శాతం చందా చెల్లింపులకై జమాఅత్ సభ్యులకు వినతి.**

తహరీక్-ఏ-జదీద్ చందా చెల్లింపు వాగ్దానాల పరంపర నవంబర్ ఒకటవ తేది నుండి అక్టోబర్ 31 వ తేది వరకు కొనసాగుననే విషయము జమాఅత్ సభ్యులందరికి తెలుసు. ఈ విధముగా చూసినచో 31 ఆగష్టు వరకు 10 మాసాలు పూర్తి అయినాయి. తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించు విషయమును గూర్చి తహరీక్-ఏ-జదీద్ పథకము ప్రారంభకులు సయ్యద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇట్లు తెల్పిరి: " తహరీక్-ఏ-జదీద్ చందాను త్వరగా చెల్లించుట వైపు జమాఅత్ సభ్యులు ప్రత్యేక శ్రద్ధను చూపాలి. సంవత్సరము చివరి వరకు చెల్లించవచ్చునని భావించరాదు. ఒక రోజుకు లభించే పుణ్యఫలమును కూడ తక్కువ అంచనా వేయకూడదు. దానిని వదిలి వేయకూడదు."

**(ప్రసంగము మజ్లిస్ ముషావరత్ ఫిబ్రవరి 12, 1936 )**

ప్రపంచ వ్యాప్తముగా ధార్మిక ప్రచారము మరియు ధార్మిక విస్తరణ కోసం తహరీక్-ఏ-జదీద్ చందాను అధికముగా ఖర్చు చేయడం జరుగుతుంది. కావున తహరీక్-ఏ-జదీద్ సెక్రటరీలను ఉద్దేశించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా హితబోధ చేసిరి: " తహరీక్-ఏ-జదీద్ నిర్వాహణ కార్యకలాపాల దృష్ట్యా అత్యవసరముగా ధనమును ఖర్చు చేయవలసి ఉంటుంది. కావున సెక్రటరీలు చందాను తమ వద్ద ప్రోగు చేసుకోకుండా వెను వెంటనే ఆర్థిక విభాగమునకు చెందిన సెక్రటరీకి చందాను పంపుటకు ప్రయత్నించాలి. "

**(మాలి ఖుర్బాని, పుట 34)**

ఇందుమూలముగా జిల్లా అధ్యక్షుల వారితో, స్థానిక అధ్యక్షుల వారితో, జమాఅత్ అధ్యక్షుల వారితో, సెక్రటెరి తహరీక్-ఏ-జదీద్ వారితో చేయు మనవి ఏమనగా, తమ తమ జమాఅత్ యొక్క వార్షిక బడ్జెట్‌ను పునఃపరిశీలించుతూ నూటికి నూరు శాతం చందా వసూలు చేయబడుటలో ఇన్‌స్పెక్టర్ తహరీక్-ఏ-జదీద్ గార్లకు సహకరించగలరు. ఈ విధముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా దుఆల ప్రతిఫలములను పొందు భాగ్యమును కూడ సాధించుకోగలరు.

మీ ప్రయత్నాలన్నింటిని అల్లాహ్ తాలా స్వీకరించుగాకా! జమాఅత్ సభ్యుల ధన, మాన, ప్రాణాలలో అసాధరణమైన శుభములను కల్గించుగాకా!. వారిపై తన అపార దయా, కరుణా కటాక్షాలను కురిపించుగాకా!. (ఆమీన్).

**(వకీలే మాల్ తహరీక్-ఏ-జదీద్, ఖాదియాన్.)**

☆☆☆

**యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము**

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్భాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు.

**(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 2. Thursday, 05 Oct 2017 Issue No. 40**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ప్రపంచ శాంతి - ఇస్లాం

## సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసముల రూపంలో

**ఉపన్యాసకులు:** ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ – ప్రిన్సిపల్ జామిఅ హ్మదియ్య ఖాదియాన్

గౌరవనీయులైన పాఠకులారా! నేటి ఈ ఆధునిక కాలములో సమాజ, ధార్మిక, సైన్స్, టెక్నాలజీ, ప్రయాణము, నివాసము మొ॥ ప్రతి రంగములో మానవునికి అందుబాటులో నున్న వసతులు ఇంతకు ముందెన్నడు లేకెండెను. ఈ యంత్ర యుగములో మానవుడు కూడ యంత్రములోని ఒక భాగమైపోయినాడు. ఇన్ని వసతులున్నను మానవుడు శాంతి, సంధి, సుఖమును పొందలేక పోయెను. మానవత్వ నినాదమును అందరు నినందించినా ఈ కోరిక వెనుక స్వలాభము, స్వార్థపు నీడ సదా అధికంగానే ప్రభావితమైయుండును. (ఉర్దు మహా కవి) ఘాలిబ్ ఎంత సత్యము పలికెను.

بسکہ مشکل ہے ہر اک کام کا آساں ہونا
آدمی کو بھی میسّر نہیں انساں ہونا

అనగా ప్రతి కార్యము సులభమగుట కష్టమైనట్లే మానవుడు దానవుడగుట కూడ కష్టమే.

ఇటువంటి కలత, వ్యాకులత కాలములో ఇతర జాతుల విషయమెందుకు, స్వయాన ముస్లిం దేశములు పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నాయి. అహ్మదియ్య సంస్థ 5వ ఖలీఫా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గత పది సం॥ల నుండి శాంతి స్థాపనకు ప్రపంచములోని ప్రతి దేశము, దాని అధిపతికి సూచనిలిచ్చుచున్నారు. వారి ఈ ప్రయత్నములు తుదకు సఫలమగునని మా నమ్మకము. ఎందుకనగా వారీ ఖిలాఫత్ కాలము ఎంతో విప్లవాత్మకమైనది. **اِنِّیْ مَعَكَ یَامَسْرُوْرُ** అనగా ఓ సంతోషహరుడా! నేను నీ వెంట యున్నాను. అను దేవుని శుభవార్త వారికి అండగా యున్నది. వారిట్లనిరి.

"నేడు ప్రపంచములో శాంతి స్థాపన ఒక పెద్ద సమస్యగా మారినది. ప్రతి వైపు భయము, అశాంతి కలదు. మానవ జాతి వినాశనానికి గల ఆయుధములు సాధారణమై పోయినవి. ఒక వ్యక్తి మరో వ్యక్తికి శత్రువుడైపోయెను. ధనిక జాతులు బలహీన జాతులపై దౌర్జన్యమునకు దిగుచున్నవి. ఉగ్రవాదమును అంతమొందించు పేరున ఉగ్రవాదమునకు పాల్పడుచున్నారు. మీడియా కూడ భయ, కంపిత వాతావరణము సృష్టించుటలో తక్కేవేమి చేయలేదు. ఈ పరిస్థితుల నుండి బయట పడుటకు ఒక్కటే మార్గము గలదు. ముస్లిములు తమ కార్యముల ద్వారా ఇస్లాంను అపనిందకు గురి చేయుటను మానుకోవలెను. ఇస్లాం నిజమైన బోధనను వారు ఆచరించవలెను, పరస్పరము ఏకము కావలెను. ఇస్లాం పతాక నీడన చేరుటలో ఇతర జాతులకు కూడ మేలు కలదు. ఎందుకనగా ప్రపంచ శాంతి ఇస్లాంతోనే ముడిపడియున్నది. ..... వాస్తవానికి శాంతికి మరో పేరు ఇస్లాం. అది శాంతి, ఆప్యాయత, మతసామరస్యమును బోధించును. మత స్థాపికులను, ఆరాధనాలయాలను గౌరవించవలెను, ఇతరుల ధార్మిక భావాలను గౌరవించవలెనని అది మనకు నేర్పును. అది నీతి, నిజాయితి, పరస్పరము సంధి, ప్రేమానురాగ వాతావరణమును నెలకొల్పుటకు, ఒకరు మరొకరి హక్కులను రక్షించుటను బోధించును. అది ప్రతి మోసము, అశాంతి, కోపము, ద్వేషమును రద్దు చేయును. ఉగ్రవాదము, భయముతో కూడిన ఎటువంటి వాతావరణమును సృష్టించకూడదని సూచించును."(వార పత్రిక బదర్ ఖాదియాన్ –ప్రత్యేక సందేశము డిశంబర్ 2013)

గౌ॥ పాఠకులారా! రకా రకాల వ్యక్తుల కొరకు ఒక నిర్ణీత పద్ధతిలో శాంతి లభించనంత వరకు శాంతిని కోరుకున్నను ప్రజలకు స్వచ్ఛమైన శాంతి అందుబాటులోకి రాదు. ఎందుకనగా ప్రపంచ మానవులలో వేలాది భేదములు గలవు. వారి లాభములు వేరు, భావములు వేరు, కోరికలు వేరు, అవసరాలు విభిన్నముగా నున్నవి. మొత్తం ప్రపంచము దేవుడు స్థాపించిన, అతని ఇష్టమైన ధర్మము శాంతిని ప్రసాదించు "ఇస్లాం" ను ఆచరించినపుడు ఈ వైరుధ్య విషయములున్నను శాంతి ఏర్పడును. అంతర్జాతీయ స్థాయిలో శాంతి, సంధి, పరస్పరం ప్రేమానురాగము, మానవ జాతి విలువల స్థాపన, మానవుల హక్కుల గౌరవమునకు ఇస్లాం బోధన అన్ని విధాలా సంపూర్ణమైనది, లాభదాయకమైనది, సాటిలేనిది, శాంతికి నమ్మకముగా గలదు. దేవుని పట్ల ఇస్లాం సూచించిన భావన 'అస్సలాం' అనగా శాంతినిచ్చునది. అతని పేరు శాంతి. శాంతిని అలవర్చుకోనిదే ఎవడు దేవుని దృష్టిలో ప్రియుడు కాలేడు. అందుకే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "తన హస్తము, నాలుకతో ఇతర ముస్లి (శాంతిని ఆశించు పౌరుడు) సురక్షితముగా లేనిదే అతడు ముస్లిం కాజాలడు". (బుఖారి – కితాబుల్ ఈమాన్) మరల ఇట్లనిరి. "ఎవనితో ఇతర మానవులందరు శాంతియుతంగా యుందురో అతడే విశ్వాసి". **(ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 215 ముద్రణ బేరూత్)**

ఒక మతమునకు కేంద్ర బిందువు దైవ ఉనికి అని ఆలోచించవలెనని మానవులందరికి, సర్వ ధర్మ అనుచరులకు ఇస్లాం పిలుపునిచ్చెను. ఒకడు అతన్ని పరమేశ్వరుడు, ప్రభువు అనగా మరొకడు దేవుడు, GOD అనును. మరొకడు వాహెగురు అని పిలుచును. నామములు వేరైనంత మాత్రాన దైవ ఉనికి వేరు వేరు కాదు. మంచి నామములన్ని అతనివే. కనుక ఏ పేరుతోనైనా పిలువవచ్చును. అందరి పాలకుడు ఒక్కడే. అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, ప్రపంచమంతటిని సంరక్షించునని ఇస్లాం తెలిపెను. అతడు ముస్లిములకే కాదు సర్వ జాతులకు పోషకుడు. దేవుని లక్షణములు, మానవులతో అతని వ్యవహారమును గమనించినచో దేవుడు హిందువులను పోషించినట్లే క్రైస్తవులను, ముస్లిములను, ఇతర జాతులన్నిటిని పోషించుచున్నాడని స్పష్టమగును. ప్రకృతి చట్టము అందరికి ఒకేలా యున్నది. అతని వ్యవహారములో ఎలాంటి భేదము లేదు. తనను దూషించువాడిని కూడ దేవుడు

( 10 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz